
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
బుధవారం 8 మే 2024



'ప్రొద్దుటూరులో సెంటు భూమి కబ్జా కానివ్వను.. ప్రజల ఆస్తులను సంరక్షించే బాధ్యత నాదే' అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి 2022 మే 23న ప్రెస్ మీట్ పెట్టి వెల్లడించారు. కబ్జా చేసిన వారు వైసీపీ నేతలైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని గట్టిగా హామీ ఇచ్చారు. సీన్ కట్ చేస్తే... రెండేళ్లు గడిచి పోయాయి.. భూముల కబ్జా గురించి ఎక్కడా మాట మాత్రమైనా నోరు విప్పలేదు. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి.. ఆయన పదవి ఉంటుందో ఊడు తుంతో తెలీదు.. హామీ మాత్రం అమలు కాలేదు.. దీన్నిబట్టే రాచమల్లు చిత్తశుద్ధి, నిజస్వ రూపం గ్రహించిన బాధితులు న్యాయం కోసం కోర్టు మెట్లెక్కారు.

రాచమల్లు.. నిజస్వరూపం ఇదే..





సెంటు భూమి కబ్జా కానివ్వనని మాట్లాడుతున్న రాచమల్లు (ఫైల్)

ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో రాచమల్లును కలిసిన ప్లాట్ల యజమానులు (ఫైల్)



- ప్రొద్దుటూరులో పట్టా భూములు కబ్జా
- నాడు ఆంధ్రజ్యోతి కథనాలతో వెలుగులోకి..
- సెంటు భూమి కబ్జా కానివ్వనన్న రాచమల్లు
- వైసీపీ వారున్నా వదిలిపెట్టను..
- కొలతలు వేయించి ప్లాట్లు అప్పగిస్తానని హామీ
- మీడియా సమావేశం పెట్టి వెల్లడి
- రెండేళ్లయినా హామీ హుళక్కే
- 20 ఎకరాల భూములు నేటికీ కబ్జాలోనే
- కల్వరి టెంపుల్ భూముల సెటిల్‌మెంట్‌లో రూ.3కోట్ల మేత?



హైవేపై బైఠాయించి ఆందోళన చేస్తున్న ప్లాట్ల యజమానులు (ఫైల్)

ప్రొద్దుటూరు, మే 7: ప్రొద్దుటూరులో వైసీసీ అధికారంలోకి వచ్చిన గత ఐదేళ్లలో భూదందాలు పెరిగి పోయాయి. తమ అనుయాయులు అయిన ఎస్సీలను ముందుకు తెస్తారు. వారి పేర ప్రైవేటు భూములకు అక్రమంగా డాక్యుమెంట్లు సృష్టిస్తారు. తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ రికార్డులైన 1బీ అడంగల్ వారి పేర అధికారికంగా ఆన్‌లైన్‌లో ఎక్కిస్తారు. రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులకు సిబ్బందికి పెద్దఎత్తున నోట్ల కట్టలు జేబుల్లో కుక్కుతారు. ఆ తరువాత అక్రమంగా రూపొందించిన రికార్డులు పట్టుకుని ఈ భూమి మాదంటూ ప్రైవేటు వ్యక్తుల భూముల్లోకి దిగుతారు. కంచెలు నిర్మించి భూమి స్వాధీన పరుచుకుంటారు. ప్లాట్ల భూ యజమానులు ఇది మా భూమి అని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తారు. గట్టిగా వాదిస్తే ఎస్సీలను ఎగదోలి కేసులు పెట్టిస్తారు. ఈ భూ ఆక్రమణలపై సాక్షాత్తు కలెక్టరు, ఎస్పీలకు మొరపెట్టుకున్నా.. వారు దీనిపై విచారణకు ఆదేశించినా స్థానిక అధికారులు స్పందించరు. దీంతో బాధితులు ఏం చేయాలో అర్థం కాక లబోదిబోమంటున్నారు.

రూ.వంద కోట్ల భూములకు ఎసరు

ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామ పొలంలోని సర్వే నెంబరు 152,153,154,155, 156,166,168లలో నామా వెంగయ్య అనే ఆర్యవైశ్యుడు బాలాజీ కాలనీ పేర ఫర్మ్ స్థాపించి దాని తరుపున రైతుల నుంచి దాదాపు 20ఎకరాల భూములను 1984లో కొనుగోలు చేశారు. బాలాజీ కాలనీ పేర లేఅవుట్ వేసి 390 ప్లాట్లు ఏర్పాటు చేశారు. 1986లో తన కుమారుడైన నామా సత్యనారాయణ పేర పవర్‌ఆఫ్ పట్టా చేయించి 1987 నుంచి పట్టణంలో అనేక మందికి ప్లాట్లు విక్రయించారు. దాదాపు 250 ప్లాట్లకు పైగా అమ్మకాలు సాగాయి. కానీ నాడు పట్టణం అభివృద్ధి కాకపోవడం అక్కడ భూములకు ధరలేకపోవడం, ఆ రోజుల్లో పెద్దగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగలేదు. దీంతో కాలక్రమంలో ఆ ప్లాట్లకున్న రాళ్లు పడిపోయి బీడు భూములుగా మారాయి. దీంతో కొందరు స్థానికులు వ్యవసాయం చేసుకునేవారు.

వైసీపీ అధికారంలోకి వచ్చాక...

గత 35 ఏళ్లుగా ఖాళీగా ఉన్న భూములపై వైసీపీ నేతలకు కన్నుపడింది. ప్రస్తుం ఇకక్కడ ఎకరా రూ.5 కోట్ల మేర పలుకుతోంది. దాదాపు 100 కోట్ల విలువ చేసే ఈ భూములను మండలంలోని కల్లూరుకు చెందిన వైసీపీ నేత సీఎం జగన్, ఎంపీ అవినాశ్‌కు ముఖ్య అనుయాయుడిగా గుర్తింపు వున్న నాయకుడు కబ్జా చేశాడు. ముందుగా ఈ భూములను తన అనుయాయులైన ఎస్సీల పేరుపై సర్వేనెంబర్లతో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి.. వాటి ఆధారంగా రెవెన్యూ రికార్డులకు ఎక్కించారు. ఇందులో పార్లమెంటు స్థాయి నాయకుడు, వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా జైలులో వున్న వ్యక్తి హస్తం ఉందని ఆరోపణలున్నాయి. వీరే నేరుగా జిల్లా స్థాయి అధికారుల ద్వారా ఒత్తిడి పెంచి స్థానిక రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు చెల్లించి రికార్డులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ భూముల కబ్జా బాగోతంపై బాలాజీ కాలనీలో ప్లాట్లు కొనుగోలు చేసిన భూ యజమానులు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. కానీ స్థానిక అధికారులు మాత్రం దీనిపై స్పందించలేదు.

ఆంధ్రజ్యోతిలో కథనంతో వెలుగులోకి...

వైసీపీ నేతల రూ.వంద కోట్ల భూకబ్జాపై ఆంధ్రజ్యోతిలో 2022 మే 22న 'పసిడిపురిలో పట్టా ఫట్' కథనంతో వెలుగులోకి తెచ్చింది. దీంతో ప్రొద్దుటూరులో వైసీసీ నేతల భూకబ్జాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఇది ఎక్కడ తమ పార్టీకి తనకు నష్టం చేరూర్చుతుందోనని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మే 23న మీడియా సమావేశం నిర్వహించారు. 'ప్రొద్దుటూరులో సెంటు భూమి కబ్జా కానివ్వనని.. ప్రజల ఆస్తులను సంరక్షించే బాధ్యత నాదే' అని తహసీల్దారు, సబ్‌రిజిస్ట్రార్ల సమక్షంలో ప్రెస్ మీట్ పెట్టి వెల్లడించారు. కబ్జా చేసిన వారు వైసీసీ నేతలైనా వదలనని తెలిపారు. ఆ భూములకు పత్రాలు ఉన్న ప్లాట్ల యజమానులు తనను కలిస్తే వారితో స్వయంగా వచ్చి భూముల్లో కూర్చొని అధికారులతో సర్వే చేయించి ఎవరి భూములు, ప్లాట్లు వారికి అప్పగిస్తానని వెల్లడించారు. ఆ తరువాత ఎమ్మెల్యే రాచమల్లును ప్లాట్ల యజమానులు ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో కలిశారు. తమ గోడును వెల్లబోసుకున్నారు. దీంతో తప్పకుండా సర్వే చేయించి మీ ప్లాట్లు మీకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్లాట్లను తక్కువ ధరకు ఇవ్వమని ఒత్తిళ్లు

ఎమ్మెల్యే అనుచరులుగా ఉన్న కౌన్సిలర్ మరో ఇద్దరు పెద్ద మనుషులు నాలుగు సెంట్ల ప్లాట్లకు రూ.3లక్షలు ఇస్తామంటూ వారితో బేరాలు ఆడి ఒత్తిళ్లు చేశారు. ఆ డబ్బులు కూడా మీకు రావని బెదిరించారు. దీంతో ప్లాట్ల యజమానులు ఎమ్మెల్యే రాచమల్లు కుట్రలను పసిగట్టి కోర్టు ద్వారా న్యాయం కోసం పోరాడుతున్నారు. తాళ్లమాపుం పొలంలోని రూ.100కోట్ల విలువైన భూములు నేటికి వైసీసీ కల్లూరు నేత ఆక్రమణలో ఉన్నా రాచమల్లు అటువైపు తొంగిచూసిన పాపాన పోలేదు. ఇందుకు కారణం ఆయనకు వాటా పెద్ద మొత్తంలో ముట్టిందనే ప్రచారం ప్రొద్దుటూరులో విస్తృతంగా వినిపిస్తోంది.

ఇప్పటికీ ఆక్రమణలో వున్న బాలాజీ కాలనీ ప్లాట్ల భూములు



రెండేళ్లు కావస్తున్నా..

2022 మే 23న బాలాజీ కాలనీకి చెందిన ప్లాట్ల యజమానులకు మీ స్థలాలు సర్వేచేయించి ఇప్పిస్తానన్న హామీని ఎమ్మెల్యే రాచమల్లు అమలు చేయలేదు. కనీసం ఆ తరువాత ఆ భూముల కబ్జా గురించి ఎక్కడా మాట మాత్రమైనా నోరు విప్పలేదు. దీంతో ప్లాట్ల యజ మానులు ఎమ్మెల్యే చుట్టూ తిరిగి విసుగు చెంది వదిలేశారు.

కల్వరి టెంపుల్‌కు అక్రమంగా భూముల విక్రయం

ప్రొద్దుటూరు బాలాజీ కాలనీకి తూర్పు ఉత్తరం వైపు లక్ష్మీనారాయణ కాలనీ ఉంది. ఈ కాలనీకి చెందిన యజమాని ఆర్యవైశ్యుడు మావులూరి సుబ్బారావు తాళ్లమాపురం గ్రామ పొలం సర్వేనెంబరు 102బీ, 157/1లలో ప్లాట్లు వేసి 5 ఎకరాల భూములను విక్రయించాడు. ఈ భూములు కూడా బీడుగా ఉండటం.. ప్లాట్ల హద్దురాళ్లు లేకపోవడంతో ఎస్సీలు దున్ను కునేవారు. వారు తహసీల్దారు వినాయకం మంజూరు చేసినట్లు ఒక తప్పుడు పొజిషన్ సర్టిఫికేట్ పుట్టించి ఎటువంటి లింకు డాక్యుమెంటు లేకుండానే భాగపరిష్కార దస్తావేజుతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ భూమి తమదని వారు కూడా కబ్జాచేసి ఆ ప్లాట్ల భూములను విక్రయించాలని చూశారు. ఎస్ఆర్ఐటీ కాలేజి రోడ్డును అక్రమంగా తవ్వి ఇది మాదే అని అడ్డగించారు.. ఎవ్వరూ ముందుకు రాకపోవడం అప్పటికే బాలాజీ కాలనీ వివాదంలో ఉండటం వల్ల విక్రయానికి ముందుకు రాలేదు. వీరివెనుక రాచమల్లు అనుచరుడు, రామాపురానికి చెందిన వైసీపీ నేత ఉండి ఆక్రమణ కథ నడిపించాడు. ఇదే అదనుగా ఎమ్మెల్యే రాచమల్లు ఇందులో రంగప్రవేశం చేశాడు. ఇదే కాలనీలోని ప్లాట్లను గతంలో టీడీపీ నేత ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కాలేజీ యజమాని బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి కొన్నాడు. అతనిని ఇబ్బందులు పెట్టేందుకు రాచమల్లు ఈ భూములను హైదరాబాదుకు చెందిన కల్వరీ టెంపుల్ వారికి అక్రమంగా కట్టబెట్టారు. తహసీల్దారు, సబ్‌రిజిస్ట్రార్లపై ఒత్తిడి పెట్టి వారికి కోటి రూపాయల వరకు ముడుపులు ఇప్పించి వాటిని కల్వరి టెంపుల్‌కు రిజిస్ట్రేషన్ చేయించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సెటిల్‌మెంట్ వ్యవహారంలో తన వాటాగా రూ.3 కోట్లకు పైగా తీసుకుని మట్టి అంటకుండా చేసుకున్నాడనే ఆరోపణలున్నాయి. రాచమల్లు స్వయంగా ఆ స్థలంలో కల్వరి టెంపుల్ నిర్మాణ పనుల ప్రారంభానికి సతీష్ కుమార్‌తో వచ్చారు. ఎవ్వరు అడ్డుపడినా ఇక్కడ కల్వరీ టెంపుల్ కట్టేందుకు సహకరిస్తానని వారికి హామీ ఇచ్చాడు. ఒకవైపు ప్లాట్ల యజమానులు అదేరోజు హైవేపై బైఠాయించి ఆందోళన చేపడితే వారిని అరెస్టు చేయించి స్టేషన్‌లో బంధించారు. మరోవైపు దౌర్జన్యంగా ప్రైవేటు వ్యక్తుల భూములలో ఆక్రమణ జరిగితే అన్నిరకాలుగా వారికి అండదండలు ఇచ్చాడు. కల్వరి టెంపుల్ వారికి రాచమల్లు ఇచ్చిన మాట ప్రకారం అక్కడ చర్చి నిర్మాణం జరగలేదు. అంటే.. క్రిస్టియన్లను కూడా మోసం చేశాడు. భూ యజమానులైన మావులూరి సుబ్బారావు కోర్టుకు వెళ్లడంతో కోర్టు స్టే విధించింది. ఎమ్మెల్యే రాచమల్లు అటు బాలాజీ కాలనీ ప్లాట్ల యజమానులను ఇటు లక్ష్మీనారాయణ కాలనీ ప్లాట్ల యజమానులకు తీరని అన్యాయం చేశాడు. భూములు కబ్జా అయితే బాధ్యతాయుతమైన ఎమ్మెల్యేగా ఉండి కాపాడాల్సి ఉండగా.. తన వాటా సెటిల్ అయ్యాక కబ్జాదారులకు అండగా ఉండి పోలీసులతో ప్లాట్ల యజమానులను స్టేషన్లో అక్రమంగా బంధించి నోర్లు మూయించారు. ఇదీ ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు నిజస్వరూపం.

కల్వరి చర్చి భూమి పూజలో సతీష్‌తో కలిసి పాల్గొన్న రాచమల్లు (ఫైల్)



నేడు కలికిరికి ప్రధాని నరేంద్ర మోదీ రాక

- కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం
- 'ప్రజాగళం' పేరిట భారీ బహిరంగ సభ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు

రాయచోటి, మే 7 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సమరం తుది దశకు చేరుకుంటున్న దశలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బుధవారం అన్నమయ్య జిల్లా కలికిరికి రానున్నారు. ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమే లక్ష్యంగా కూటమిగా ఏర్పడి ఎన్నికలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి తరఫున బీజేపీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రాజంపేట పార్లమెంటుకు పోటీ చేస్తున్నారు. ఆయన గెలుపు కోసం కూటమి తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ వస్తున్నారు. ప్రజాగళం పేరిట జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు మోదీతో పాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తదితరులు హాజరవుతున్నారు. బుధవారం సాయంత్రం 3.45 నిమిషాలకు నరేంద్ర మోదీ సభా స్థలికి చేరుకుంటారు. సాయంత్రం 4.45 నిమిషాలకు అక్కడి నుంచి బయలుదేరి వెళతారు. కాగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటున్న ఈ సభను విజయవంతం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఈ సభకు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి లక్ష మంది పైనే హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. 25 ఎకరాల స్థలంలో జర్మన్ షెడ్లు వేసి వేదికను ఏర్పాటు చేశారు.



సభకు హాజరయ్యే వారి కోసం సిద్ధం చేసిన కుర్చీలు

నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు



ఆర్డీవో కార్యాలయం వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

కడప(కలెక్టరేట్), మే 7: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది 8వ తేదీ బుధవారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు మంగళవారం ప్రకటనలో వెల్లడించారు. కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12 దరఖాస్తులను అనివార్య కారణాల వల్ల సమర్పించలేని వారు, అలాగే ఫారం-12 సబ్మిట్ చేసి, 5, 6, 7వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్ నమోదు చేసుకోలేకపోయిన ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారుల వద్ద 8వ తేదీ పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్లలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద బారులు తీరిన ఓటర్లు

ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కడప రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఇక గత రెండు రోజులుగా కడప నియోజకవర్గ పరిధిలోని 85 ఏళ్లు దాటి, మంచానికే పరిమితమైన వృద్ధులకు, వికలాంగులకు హోమ్ ఓటింగ్ ప్రక్రియను పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల సిబ్బంది నిర్వహించారు.

గాలేరు నగరి ద్వారా ఒక్క ఎకరాకు నీరిచ్చారా..

- ఏపీసీసీ చీఫ్, కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల



కమలాపురం బహిరంగ సభలో మాట్లాడుతున్న షర్మిల

కమలాపురం రూరల్/ పెండ్లిమర్రి/ వీరపునాయునిపల్లె, చెన్నూరు, మే 7: కమలాపురం నియోజకవర్గంలో గాలేరు నగరి ద్వారా 90 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెప్పారని.... ఒక్క ఎకరానికైనా అందించారా అని ఏపీసీసీ చీఫ్, కడప కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి ప్రభుత్వ భూములు ఎక్కడ కనిపిస్తే అక్కడ కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం భాగంగా మంగళవారం ఆమె కమలాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా కమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ వైఎస్అవినాశ్‌రెడ్డి చిన్న పిల్లవాడు కాదని, అమాయకుడు అంత కన్నా కాదని, హత్య చేసపిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ వెనుకేసుకు రావడం బాధాకరమన్నారు. హత్య జరిగినప్పుడు అవినాశ్‌రెడ్డి పక్కనే ఉన్నాడని, మా మేనమామ ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి చెప్పడం చూస్తుంటే బాధేస్తుందన్నారు. ఎంపీగా ఉండి సాక్ష్యాధారాలు తుడిచి వేస్తుంటే పోలీసులకు చెప్పాల్సిన బాధ్యత ఆయనకు లేదా అన్నారు. చిన్నాన్న వివేకా విషయంలో అన్యాయం జరిగిందని... ఎదురు తిరిగానని తెలిపారు. నేను చెప్పేదాంట్లో తప్పేమైనా ఉందా అని ప్రజలు ఆలోచించాలన్నారు. మీరందరూ రాబోవు ఎన్నికల్లో న్యాయాన్ని గెలిపిస్తారని, నేరాన్ని ఓడిస్తారని నమ్మకం నాలో ఉందన్నారు. కాగా, పెండ్లిమర్రి మండలంలోని యోగివేమన యూనివర్సిటీ ప్రాంగణంలో ఉపాధి హామీ కూలీలతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద ఎటువంటి వసతుల కల్పన లేదని, రోజంతా కష్టపడ్డా రూ.200 కన్నా ఎక్కువ ఇవ్వడం లేదని షర్మిల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు గార్చాయన్నారు. పొద్దంతా పనిచేస్తే ఇచ్చే వేతనం రూ.200 కన్నా మించడం లేదన్నారు. చెన్నూరులో ఆమె మాట్లాడుతూ జగన్ పాలనలో కేసీ ఆయకట్టుకు నీరివ్వలేని దుస్థితి నెలకొందన్నారు. వైఎస్ఆర్ తెరిపించిన చక్కెర కర్మాగారాన్ని క్రాప్ కింద అమ్మిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఇండియా కూటమి సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలిచంద్ర, కాంగ్రెస్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పులివెందులలోనూ బలవంతపు రాజీనామాలు

- వలంటీర్లలో అసహనం

కడప, మే 7 (ఆంధ్రజ్యోతి): పులివెందుల ప్రాంతంలో వలంటీర్లుగా పనిచేస్తున్న 63 మందితో బలవంతంగా రాజీనామాలు చేయించారు. ఇన్ని రోజులు మాతో పనులు చేయించుకొని పబ్బం గడుపుకొని రాజీనామాలు చేయమనడం దారుణమని వలంటీర్లు వాపోతున్నారు. ఇదెక్కడి న్యాయం అంటే మళ్లీ ప్రభుత్వం వస్తే మీకే అందలం అని హామీలు ఇస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసేందుక జగన్ ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది. వీరు లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పథకాలను అందిస్తూ వచ్చారు. అలాంటి వలంటీర్లను దగ్గర పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తే అందించిన పథకాలను లబ్ధిదారులకు పదేపదే గుర్తుచేయవచ్చు అని వైసీపీ నాయకులు ఆలోచించారు. అయితే వలంటీర్లు ఎన్నికల విధులకు, ప్రచారాలకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఎలాగైనా వలంటీర్లను ప్రచారాలకు తీసుకెళ్లాలని వైసీపీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో వలంటీర్లచే రాజీనామాలు చేయించాలని నిర్ణయించి.. ఆ మేరకు వారితో రాజీనామాలు చేయిస్తున్నారు. కొందరు రాజీనామాలు చేయమని చెబుతున్నప్పటికీ వారికి డబ్బు ఆశ చూపుతున్నారు. మళ్లీ మన ప్రభుత్వం వస్తే మీ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని మభ్యపెడుతున్నారు. దీంతో కొందరు నచ్చకపోయిన రాజీనామాలు చేస్తున్నారు. రాజీనామా చేసిన వారికి రూ.5వేల నుంచి రూ.20వేలు నగదు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అయినప్పటికీ కొందరు రాజీనామాలు చేయకపోయేసరికి బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నట్లు సమాచారం. దీంతో కొందరు వలంటీర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



పులివెందుల ఎంపీడీఓ దివాకర్‌కు రాజీనామా పత్రాలు సమర్పిస్తున్న వలంటీర్లు

జగన్ పాలనలో యువత భవిష్యత్తు నాశనం

● యువత చేయూతకు పకడ్బందీ ప్రణాళిక ● ఉద్యోగ, ఉపాధ్యాయులకు అండగా టీడీపీ ● పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మే 7 : జగన్ పాలనలో ఉద్యోగ అవకాశాలు లేక యువత భవిష్యత్తు నాశనం అయిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక యువతకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. మంగళవారం కడప నగరం 49వ డివిజన్ దుర్గాకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే 47, 48 డివిజన్ మరియాపురం చర్చి సమీపంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. 40వ డివిజన్లలో మరియాపురం సెంటరులో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాక యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోయిందన్నారు. డీఎస్సీ తెస్తామని ఐదేళ్లు మభ్యపెట్టారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అమలు చేస్తామన్నారు. అలవెన్స్ పేమెంట్స్‌పై కూడా పునఃపరిశీలన చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభు త్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తారన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1న జీతాలు చెల్లిస్తామని, రావాలసిన బకాయిలు కూడా చెల్లించే ఏర్పాట్లు చేస్తామన్నారు. పెన్షనర్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. తక్కువ జీతాలు పొందే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కన్సలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే వలంటీర్లకు గౌరవ వేతనం రూ.5వేల నుంచి 10వేలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సంస్థలు నామినేటెడ్ పదవుల్లో 34శాతం బీసీలకు కల్పిస్తార న్నారు. చట్టసభల్లో బీసీ కు33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. తక్కువ జనాభాతో ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేషన్ల ద్వారా రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామనారు. బీసీల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలను పునరుద్ధరిస్తామ న్నారు. దామాషా ప్రకారం కార్పొరేషనకు నిధులు, స్వయం ఉపాధికి ఐదేళ్లలో 10వేల కోట్లు వ్యయం చేస్తామన్నారు. రూ.ఐదు వేల కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. అలాగే శాశ్వత పునః ధృవీకరణ పత్రాలు అందిస్తామని, యాదవ, కురబ తదితరులకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం, యూనిట్ల స్థాపనకు రాయితీలు గొర్రె లు, మేకల పెంపకం యూనిట్లకు బీమా కల్పిస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్‌మెంటు చేస్తామని, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు హ్యాండ్‌లూమ్‌లకు 200 యూనిట్లు కల్పిస్తామన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం, షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. గీత కార్మికులకు 10 శాతం కేటాయింపులు చేస్తామన్నారు. వడ్డెరలకు సంబంధించి క్వారీల్లో 15 శాతం రిజర్వేషన్, రియాలిటీ, మేనరీ ఛార్జీల్లో మినహాయింపు కల్పిస్తామన్నారు. అలాగే మత్స్యకారులకు సముద్రంలో వేట విరామ సమయంలో రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పండుగ, పెళ్లికానుకలను పునరుద్ధరిస్తామన్నారు. పాడి రైతులకు సంబంధించి పశువుల కొనుగోలు, దాణా, మందుల కొనుగోలుపై సబ్సిడీ, ఇన్సూరెన్స్ సౌకర్యం, గోకులాల ఏర్పాటు, మేత కోసం బంజరు భూములు కేటాయింపు చేస్తామన్నారు. గోపాలమిత్రలో పునర్ నియామకం దిశగా చర్యలు చేపతామన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించి జిల్లాలవారీగా వర్గీకరణ అమలు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50ఏళ్లకే పింఛను మంజూరు చేస్తామన్నారు. సబ్‌ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తామని, ఏజెన్సీల్లో ఆదవాసీ ఉపాధ్యాయుల నియామకం, జీవో 3 పునద్దరణ, ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. డాక్టర్ సుధాకర్, డ్రైవరు సుబ్రమణ్యం, మన్సూర్‌బాబు, డాక్టర్ అచ్చన్న తదితరుల హత్యలకు కారకులను కోర్టులో శిక్ష పడే విధంగా చర్యలు చేపడతాన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ముస్లిం మైనార్టీ సంక్షేమానికి సంబంధించి 50 ఏళ్లకే పింఛను అందిస్తామన్నారు. మైనార్టీలకు ముఖ్య నగరాల్లో ఈద్గాలకు కబర్‌స్తాన్లకు స్థలాలను కేటాయిస్తామన్నారు. విజయవాడ సమీపంలో హజ్‌హౌస్ నిర్మిస్తామన్నారు. నూర్‌బాష్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రతి యేటా నిధులు కేటాయించి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారికి వడ్డీలేని రుణాలు అందిస్తామన్నారు. ఇమాం మౌజన్లకు ప్రతి నెలా రూ.5వేల నుంచి 10వేల గౌరవ వేతనం ఇస్తామన్నారు. అర్హత గల ఇమాంలను ప్రభుత్వ ఖ్వాజీలుగా నియమిస్తామని మసీదుల నిర్వహణకు ప్రతి నెలా రూ.5వేలు ఆర్థికసాయం హజ్ యాత్ర వెళ్లే ఒక్కో ముస్లింలకు లక్ష రూపాయలు సాయం చేస్తామన్నారు. అలాగే కేజీ నుండి పీజీ వరకు సిలబస్‌లు రివ్యూ చేస్తామన్నారు. రాష్ట్రంలో అనేక స్కూళ్లు మూతబడడానికి కారణమైన జీవో 117ను రద్దు చేసి మూతబడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ అంబేడ్కర్ విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. సహజ మరణానికి చంద్రన్న బీమా పథకం రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల బీమా కల్పిస్తామన్నారు. వైద్య, ఆరోగ్యానికి సంబంధించి దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు, అన్ని మండల కేంద్రాల్లో జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. బీపీ, షుగరు వ్యాధులకు ఉచితంగా జనరిక్ మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో... టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, జనసేన జిల్లాకన్వీనరు సుంకర శ్రీనివాస్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



కడప నగరంలో నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన ప్రజలు

ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో...

కడప నగరం ద్వారకానగర్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి కార్యాలయంలో మంగళవారం 13, 14, 15 , 22 డివిజన్లకు సంబంధించిన వైసీపీ నాయకులు టీడీపీ క్లస్టరు ఇన్‌ఛార్జ్ చిట్టిబోయిన సుబ్బరాయుడుయాదవ్, రాష్ట్ర రైతు కార్యదర్శి శివారెడ్డిఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి టీడీపీజిల్లా అధ్యక్షులుశ్రీనివాసరెడ్డి టీడీపీ కండువా వేసిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మదీనా, ఖాదర్‌బాషా,మారెప్ప, మల్లికార్జున, భాస్కర్, సునీల్, బాషా, అవినాష్, సతీష్, బబ్లు, శివ, పూజిత్, ప్రేమ్, చందు, దేవా, మోహన్, కమాల్, అక్రం, కరీముల్లా,కిరణ్ పాల్గొన్నారు.

37వ డివిజనులో....

కడపనగరం 37వ డివిజను సాయిపేటలో డాక్టర్ ఫరీద్ ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారిని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిలానీబాష, ఎండీహెచ్ బాషా, చిరంజీవి, యువరాజ్, డాక్టర్ ఫరీద్, సిద్దిక్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.









37వ డివిజనులో మాధవీరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన ముస్లిం మైనార్టీలు.. చిత్రంలో ఎండీహెచ్ షేక్ మహ్మద్ బాషా... మాధవీరెడ్డికి మంగళహారతి ఇస్తున్న మహిళలు... మాట్లాడుతున్న మాధవీరెడ్డి.. టీడీపీలో చేరిన 13, 14, 15, 22 డివిజన్ల వైసీపీ ప్రతినిధులు

ఇడుపులపాయలో టీడీపీలో చేరిక



బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరిన దృశ్యం

వేంపల్లె, మే 7: సీఎం వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోని వేంపల్లె మండలం ఇడుపులపాయలో టీడీపీలో చేరారు. పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బీ టెక్ రవి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పోతిరెడ్డి శివ ఆధ్వర్యంలో ఇడుపులపాయ మారుతినగర్ నుంచి వెంకటరత్నం, కళాయప్ప, ఇడుపులపాయ నుంచి పోతిరెడ్డి చంద్రశేఖర్, వేముల చినరాయుడు, వీరన్నగట్టుపల్లె గ్రామం నుంచి ఎద్దుల సాయి, వేమనారాయణ, షేక్ వలి, గంగులయ్య తదితర పలు కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఇడుపులపాయలో కూడా టీడీపీ మెజార్టీ ఓట్లు సాధిస్తామని బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. మండల పరిశీలకులు రఘునాథరెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్, గండి మాజీ చైర్మన్ వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, ఈశ్వరయ్య, మడక శ్రీనుపాల్గొన్నారు.

టీడీపీని ఆదరించండి

వేముల, మే 7: ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ నేతలు ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని చాగలేరు, గుండ్లపల్లె, దుగ్గన్నగారిపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) సోదరులు ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆయా గ్రామాలలో మారెడ్డి సోదరులకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడప నగర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా శివప్రసాద్

కడప (ఎర్రముక్కపల్లె), మే 7:కడప నగర తెలుగు యువత కార్యనిర్వాహకకార్యదర్శిగా కనుమూర్తి శివప్రసాద్‌న నియమిసూ టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం కడప నగరం ద్వారకనగర్ శ్రీనివాసరెడ్డి నివాసంలో శివప్రసాద్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ యువత చైతన్యంతో సమస్యలపై ప్రశ్నించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు అమలైతే అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవిస్తారనానకార్యక్రమంలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీను, తేజ, రఫి, బాలాజీ , సలీం, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందిస్తున్న శ్రీనివాసరెడ్డి

బద్వేలులో భూపేష్‌రెడ్డికి ఘన స్వాగతం



బద్వేలులో మాట్లాడుతున్న కడప ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి భూపేష్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్‌రెడ్డి



బద్వేలులో భూపేష్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న టీడీపీ శ్రేణులు చిత్రంలో అభ్యర్థి బొజ్జ రోశన్న, రితీష్‌కుమార్‌రెడ్డి

● అడుగడుగునా నీరాజనాలు

(కడప - ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ కూటమి కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి బద్వేలులో కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బద్వేలు బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న మంగళవారం సాయంత్రం కూటమి ఆధ్వర్యంలో బహిరంగసభ నిర్వహిచారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె తనయుడు, యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి బహిరంగసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూపేష్‌ను కూటమి శ్రేణులు ప్రేమతో ఆహ్వానించారు. భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ఒప్పుకోకపోయినా సరే 2018లో చంద్రబాబే స్టీలు ప్లాంటుకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే జగన్ సీఎం అయిన ఈ ఐదేళ్లలో రెండు సార్లు టెంకాయ కొట్టి వదిలేశారన్నారు. కేవలం ఢిల్లీ టూరు అంతా ఆయన కేసుల మాఫీ కోసమే ఉపయోగించినట్లు తెలుస్తోందన్నారు.

టీడీపీలోకి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేనమామ

ముద్దనూరు మే7:ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేనమామ కుడుముల శశిధర్‌రెడ్డి సోమవారం టీడీపీ కండువా కప్పుకున్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, బీజేపీ నాయకులు రాజేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

మనసు కవి ఆచార్య ఆత్రేయ

● ప్రొఫెసరు మూలమల్లికార్జునరెడ్డి

కడప (ఎడ్యుకేషన్), మే 7 : సినిమాల్లో మనసుకు సంబంధంచిన పాటలు ఎక్కువగా రాసినందు వల్ల ఆత్రేయ మనసుకవిగా ప్రసిద్ధులని ఆయన సామాజిక స్పృహ గల ఎన్‌జీవో కప్పల ఎదురీత మొదలైన గొప్ప నాటకాలు నాటికలు రాసిన సుకవి అని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసరు మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఆత్రేయ 104వ జయంతిని మంగళవారం రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప పెన్షనర్స్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆత్రేయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామమూర్తి, జె,రాధాక్రిష్ణ, నూనె నగేశ్, నారాయణ, శంకరయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి తిరుగుబాటు స్ఫూర్తి మరువలేం

పులివెందుల టౌన్, మే 7: గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం మొదటుపెట్టి, బ్రిటీష్ వారి దౌర్జన్యాలపై తిరుగుబావుటా ఎగురవేసిన అల్లూరి సీతారామరాజు పోరాటం అందరిలో నింపిన స్ఫూర్తి మరువలేమని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ అన్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజేష్, అరుణ, డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయిశ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, కె.సుబ్బారెడ్డి, ఎన్.వి.సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది కవిత, సుధారాణి, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఏఏ చట్టంపై ముస్లింలు భయపడనవసరం లేదు

● మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ హుసేన్

కడప (ఎర్కరముక్కపల్లె), మే 7 : సీఏఏ చట్టంపై ముస్లిం మైనార్టీలు ఎటువంటి భయం చెందాల్సిన అవసరం లేదని మాజీ ఎమ్మెల్సీ హిందూపురం టీడీపీ నాయకులు ఇక్బాల్ హుసేన్ అన్నారు. మంగళవా రం కడప నగరం ద్వారకనగర్‌లోని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజాభీష్టం మేరకు జగన్ పాలన కొనసాగడంలేదని చెప్పారు. బీజేపీ తెచ్చిన ప్రతి చట్టం జగన్‌రెడ్డి ప్రభుత్వం సమర్థిస్తోందన్నారు. బీజేపీతో లోపాయికారి ఒప్పందం వైసీపీ ప్రభుత్వం చేసుకుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీల ఓటింగ్‌తోనే సీఏఏ బిల్లు పాస్ అయిందన్నారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ రావడానికి కృషి చేసింది, చేస్తున్నది కూడా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడే అన్నారు. ముస్లింలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదలకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన మేనిఫెస్టో అమలవుతుందన్నారు. ఆస్తుల పరిరక్షణలో ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారన్నారు. దుల్హన్‌పథకం అమలులో జగన్ ప్రభు త్వం వైఫల్యం చెందిందన్నారు. అలాగే విదేశీ విద్య పథకం కూడా జగన్ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 542 మందికి విదేశీ పథకం అమలైందని, అదే జగన్ ప్ర భుత్వంలో 50 మందికి కూడా ఈ పథకం పొందలేదన్నారు. ముస్లిం మైనార్టీ మంత్రిగా ఉండి అంజద్‌బాషా ముస్లింలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం 150 సీట్లతో ఏర్పాటు అవుతుందని జోస్యం చెప్పారు. మైనార్టీలకు చంద్రబాబు ఉన్నంత వరకు ఎటువంటి భయం చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మైనార్టీ రాష్ట్ర నాయకులు జిలానీబాషా, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బలిజ సంఘం అధ్యక్షుడిగా తుపాకుల రాఘవేంద్ర



ఎంపికైన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

సింహాద్రిపురం, మే 7: శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం సింహాద్రిపురం మండల అధ్యక్షుడిగా తుపాకుల రాఘవేంద్ర ఎంపికయ్యారు. మంగళవారం సింహాద్రిపురంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పులివెందుల అధ్యక్షుడు గూడూరు ప్రసాద్ ఆధ్వర్యంలో సింహాద్రిపురం బలిజ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అధ్యక్షుడిగా తుపాకుల రాఘవేంద్ర, ఉపాధ్యక్షులుగా ఇండ్ల రామకృష్ణ, సంగా నాగ శంకర్, జనరల్ సెక్రటరీలుగా అనీల్ సుబ్బు, సురేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా ఎర్రమశెట్టి గోపాల్, ఆదినేని రాంబాబు, కోశాధికారిగా సూర్యనారాయణ, అనిమెల రవికుమార్, కమిటీ మీడియేటర్‌గా పొన్నతోట కిషోర్‌లు కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. అధ్యక్షుడుగా ఎంపికైన రాఘవేంద్ర మండలంలో బలిజల అభివృద్ధి కోసం అన్ని విదాల కృషి చేస్తానని తెలిపారు.

ల్యాండ్ టైటలింగ్ యాక్టును వెంటనే రద్దు చేయాలి



డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వల్లూరు, మే 7: చీకటి జీవోలతో తయారు చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టును వెంటనే రద్దు చేయాలని వల్లూరు మండల టీడీపీ నేతలు మంగళవారం డిప్యూడీ తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల భూ ములపై పూర్తిహక్కు ప్రభుత్వానికి ఉండేలా ఈ యాక్టు తయారు చేశారన్నారు. దీని వల్ల భూ సమస్యలు అధికమవుతాయన్నారు. ఇప్పటికే ఉన్న భూసమస్యలతో చాలా మంది కోర్టులకు తిరుగుతున్నారని, ఈ యాక్టు వస్తే మళ్లీ కోర్టుకు వెళ్లేందుకు రైతులు క్యూ కడతారన్నారు. టీడీపీ వస్తే ఈ యాక్టు రద్దుకు ప్రయత్నిస్తామన్నారు. జీవోల వల్ల రైతులు ఇబ్బందులు పడతారని, ఇకనైనా ఇటువంటి వాటిని ప్రజలు గమనించాలని వారు కోరారు. కోర్టులతో ప్రమేయం లేకుండా రెవెన్యూ అధికారులకు భూహక్కులపై నిర్ణయాధికారం కట్టబెట్టడం దారుణమన్నారు. కొప్పోలు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, రమణారెడ్డి, చంద్రరెడ్డి, సురేష్ బాబు, చిట్టిబాబు, మైనార్టీ నాయకులు సద్దాం తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్ తొమ్మిది గ్యారెంటీలతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

వేంపల్లె, మే 7: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొమ్మిది గ్యారెంటీ పథకాలతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని, ఈ గ్యారెంటీలు కాంగ్రెస్ విజయ సోపానాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు గ్యారెంటీలతో కర్ణాటక, ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన విధంగా తొమ్మిది గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

'నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌ను గద్దెదించాలి'



మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేశ్

కడప (ఎర్రముక్కపల్లె), మే 7 : నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేసిన వైసీపీ అధినేత జగన్‌ను గద్దెదించాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం కడప నగరం టీఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను నిండా ముంచిందని, ప్రతి యేటా జాబ్ క్యాలెండరు ఇస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అ ధికారంలో వచ్చిన తరువాత చేతులు దులుపుకుంద న్నారు. కనీసం ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం వైసీ సీ నేతల కమిషన్ల కక్కుర్తితో ప్రైవేటు కంపెనీలను రాష్ట్రానికి రాకుండా కుదేలు చేశారని మండిపడ్డారు. 'నేను విన్నాను, నేను ఉన్నాను, నిరుద్యోగులకు భరోసా నేను' అని కల్ల బొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఐదు సంవత్సరాల్లో ఒక్క నోటిఫికేసన్ అయినా వదిలారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక రాష్ట్రంలో నిరుద్యోగుల రేటు తారా స్థాయికి చేరుకుందని, పరిస్థితి ఇలాగే ఉంటే రాష్ట్రంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పిస్తారని స్పష్టం చేశారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అనిల్, సోషల్ మీడియా కో ఆర్డినేటరు విశ్వనాథ్, లోకేశ్, సురేష్, సాయి పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి ఎంత రెమ్యునరేషన్

కడప (ఎర్రముక్కపల్లె), మే 7: జరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల విధులకు నియమితులైన అధికారులు, సిబ్బందికి గత ఎన్ని కల్లో చెల్లించిన రెమ్యునరేషనే కొనసాగిచనున్నారు. 2019 సాధారణ ఎన్నికల సమయంలో చెల్లించిన రెమ్యునరేషనే ఇవ్వను న్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది.

- సెక్టారు ఆఫీసరు కాకుండా అదనంగా నియమితులయ్యే జోనల్ మేజిస్ట్రేట్‌కు ఏకమొత్తంగా ఎన్నికల రోజుకు రూ. 1500 చెల్లిస్తారు.
- ప్రిసైడింగ్ ఆఫీసరు అండ్ కౌంటింగ్ సూపర్ వైజరుకు రూ.350 చెల్లించనున్నారు.
- 4వతరగతి ఉద్యోగులకు రూ.200, వీడియో సర్వేలైన్స్ టీంకు రూ.1200, వీడియోవ్యూయింగ్ టీం అకౌంటింగ్ టీమ్‌లకు రూ.1000 చెల్లిస్తారు.
- కంట్రోల్ రూము, కాల్ సెంటరు స్టాఫ్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి రూ.200
- సెక్టోరల్ ఆఫీసరుకు రూ.5వేలు, మాస్టరు ట్రైనరుకు రూ.2వేలు, అసిస్టెంటు ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్‌కు రూ.7500 చెల్లిస్తారు.
- పోలింగ్ రోజున విధులకు నియమితులయ్యే పోలీసు సిబ్బంది కి మొబైల్ పార్టీ సిబ్బంది, హోం గార్డులు, ఫారెస్టు గార్డులు, గ్రామ రక్షక దళం, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లుకు ప్యాక్ట్ లంచ్, లేదా రూ.150 నగదు చెల్లిస్తారు. ఎన్నికల్లో పోలింగ్ విధులకు ఓట్ల లెక్కింపు విధు లకు నియమితులకు రెమ్యునరేషన్, లంచ్‌కు రూ.150 చెల్లిస్తారు. అర్హత మేరకు డీఏ చెల్లిస్తారు.

ఉద్యోగుల పెదవి విరుపు

ఎన్నికల కమిషన్ ప్రకటించిన రెమ్యునరేషన్‌పై ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు. ఎంతో కష్టతర మైన విధులకు నియమితులైన ఉద్యోగులకు నామ మాత్రపు రెమ్యునరేషన్ చెల్లింపునకు ఉత్త ర్వులు జారీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో వసతుల్లేని ఉపాధి : వైఎస్ షర్మిలారెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మే 7: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఉపాధి కూలీలకు అనువైనప్రాంతాల్లో పనులు కల్పించే వారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ఉపాధి కూలీలకు కనీస వసతులు లేవని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి ఆవేదన వ్యక్తం చేసింది. డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఉపాధి కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. తర్వాతి ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో కనీస కూలీ కూడా ఇవ్వడం లేదని కూలీలు ఆరోపించారని ఆమె వివరించారు. ఉపాధి పనులు జరిగే ప్రాతాల్లో పిల్లలను చూసుకునేందుకు ప్రత్యేకించి వ్యక్తులను ఏర్పాటు చేసేవారని తెలి పారు. ఉపాధి కల్పించి డబ్బు ఇవ్వకపోతే వారికి ఉపాధి కల్పించినవారెలా అవుతారని ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. గతంలో గడ్డపారలు,పారలు, పికాసులు ప్రభుత్వమే ఇచ్చేదని పలువురు కూలీలు వివరించారు. ఎండాకాలం వస్తే మజ్జిగ, మంచినీళ్లు ఇచ్చేవారు. చేసిన కూలీలో కోతవిధించేవారు. అంతేకాకుండా ఇచ్చే పనుల్లో కూడా సరైన ప్రాంతాల్లో ఇవ్వడంలేదని వారు ఆరోపించారు.



కమలాపురం నియోజకవర్గం యోగివేమన యూనివర్సిటీ సమీపంలో ఉపాధి పనులు చేస్తున్న ప్రాంతంలో గడ్డపారతో తవ్వుతున్న షర్మిల

'వరద' ధాటికి ఫ్యాన్ గల్లంతే...

ప్రొద్దుటూరులో రాచమల్లుకు ఎదురుగాలి ● సొంత నేతలు క్యాడర్‌లోనూ అసమ్మతి

మూడో పర్యాయం పొంచి ఉన్న ఓటమి ముప్పు ● ప్రజాబలంతో గెలుపు దిశగా వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరులో మళ్లీ ఎగురనున్న టీడీపీ జెండా



'వరదరాజుల రెడ్డి ధాటికి ఫ్యాన్ గల్లంతయ్యేలాగుంది. ఓ వైపున వైసీపీకి పెరిగిన అసమ్మతి, ఇసుక దందా, భూ ఆక్రమణలు, రెండో ఎమ్మెల్యేగా పేరుగాంచిన బావమర్దిని నిలువరించకపోవడంతో స్వపక్షంలోనే అసమ్మతి తయారైంది. ఫలితంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎదురీదుతున్నారు. శిష్యరికం పొందిన రాచమల్లుకు అన్ని మెలకువలు నేర్పిన గురువు వరదరాజులరెడ్డి తన వద్ద మిగిలిఉన్న మెలకువలను పాటిస్తూ రాచమల్లును పరిగెత్తిస్తున్నారు. ఎట్టకేలకు ప్రొద్దుటూరులో మళ్లీ టీడీపీ జెండాను ఎగురవేసేందుకు వరదరాజులరెడ్డి అన్నీ సిద్ధం చేసుకున్నారు. వివరాల్లోకెళితే.....


నియోజకవర్గ స్వరూపం

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, ప్రొద్దుటూరు మండలం, రాజుపాళెం మండలం

మొత్తం ఓటర్లు	2,47,966
పురుషులు	1,19,985
స్త్రీలు	1,27,933
ఇతరులు	48

కీలక సామాజిక వర్గాలు

పద్మశాలి, తొగట, దేవాంగ	65,000
యాదవులు, నాయిబ్రాహ్మణులు, రజకులు, ఉప్పర, ఆచార్లు, గాండ్ల, దూదేకుల బోయ, వడ్డెర	60,000
రెడ్లు	25 000
ఆర్యవైశ్య	25,000
ముస్లిం	40,000
బలిజలు	7,000
ఎస్సీలు	20,000
ఎస్టీలు	2,000



ప్రొద్దుటూరు,మే 7: రాయలసీమలోనే ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు వుంది. వ్యాపార, వాణిజ్య కేంద్రంగానే కాకా సాహిత్య సాంస్కృతిక రంగాలకు పుట్టినిల్లు. పుట్టపర్తి నారాయణా చార్యులు లాంటి సాహిత్య ఉద్దండులు, రాజన్న కవి లాంటి కవులు నడియాడిన నేల. 1985లో రాయలసీమకు నీళ్ల వాటాలో పరిశ్రమల్లో జరిగిన అన్యాయంపై మలితరం నేతల్లో ఇక్కడి నుంచి వినిపించిన తొలిగొంతుక డాక్టర్ ఎంవీ రమణారెడ్డిదే. 'సీమ' ఉద్యమానికి కేంద్ర బిందువైన నియోజకవర్గం ప్రొద్దుటూరే. ఇక్కడ డాక్టర్ ఎంవీఆర్ కార్మిక నేతగా వుంటూనే ఆయన సాగించిన ఫ్యాక్షన్ రాజకీయాలు హత్యలు రాష్ట్రంలోనే సంచనం రేకెత్తించాయి. అలనాటి రోజుల్లో పూర్తి గ్రామీణ నేపథ్యం నుంచి రాజకీయాల్లో అడుగుపెట్టిన నంద్యాల వరదరాజులరెడ్డి మొదటిసారి 1983లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి ఎంవీ రమణారెడ్డిపై స్వల్ప ఆధిక్యంలో ఓటమి చెందారు. తర్వాత రమణారెడ్డి 'సీమ' కోసం ఉద్యమించడం టీడీపీ నుంచి బయటికి వచ్చిన ఎంవీఆర్‌పై 1985లో వరదరాజులరెడ్డి టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. అది మొదలు వరద రాజులరెడ్డి 2009 వరకు వరుసగా ఐదు సార్లు ఓటమి ఎరుగక అప్రతిహతంగా గెలుస్తూ వచ్చారు. 2009లో జరిగిన ఎన్నికల్లో తన శిష్యుడైన టీడీపీ అభ్యర్థి మల్లెల లింగారెడ్డి చేతిలో వరదరాజులరెడ్డి ఓటమి పాలయ్యారు. వైఎస్ఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు జిల్లాలో టీడీపీ గెలిచిన ఏకైక నియోజకవర్గం ప్రొద్దుటూరు. కాంగ్రెస్‌లో ఉన్న వరదరాజులరెడ్డి 2014లో వైసీపీలోకి చేరినా జగన్ తీరు, స్వభావం నచ్చక వెంటనే మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరాడు. రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ తుడిచి పెట్టుకు పోవడంతో 2014లో టీడీపీ అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డి తన శిష్యుడైన రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యాడు. అప్పటి నుంచే టీడీపీలో కుంపట్లు తయారై బహునాయకత్వం ఏర్పడింది. దీంతో టీడీపీ అధికారంలో వున్నా అసమ్మతి వర్గాలుతోడవడంతో ఇక్కడ పార్టీ బలహీనపడింది.

2019లో వరద రాజులరెడ్డి టీడీపీ టికెట్టు ఆశించినా అది మల్లెల లింగారెడ్డికి ఇచ్చారు. టీడీపీలో వున్న అసమ్మతి పోరు, బహునాయకత్వం, రాష్ట్రంలో జగన్ గాలితో ప్రొద్దుటూరులో వైసీపీ అభ్యర్థి రాచమల్లు రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

రాచమల్లుకు ఎదురుగాలి

ప్రొద్దుటూరులో పదేళ్లుగా ఎమ్మెల్యేగా వున్న రాచమల్లు తన గురువు వరదరాజులరెడ్డి రికార్డును బద్దలు కొట్టాలనే లక్ష్యంతో వున్నారు. అయితే వైసీపీ అధికారంలోకి రావడం, రాచమల్లు రెండోసారి ఎమ్మెల్యే అవడంతో తనకు అడ్డూ అదుపు లేదని అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా భూ, ఇసుక దందా, మట్కా, గుట్కా క్రికెట్ బెట్టింగ్, నకిలీ నోట్ల ముద్రణ వరకు సాగించి అవినీతి సామ్రాజ్యం నిర్మించారనే తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో వున్నది. పట్టపగలే బీసీ నేత నందం సుబ్బయ్యను అత్యంత కిరాతకంగా నరికి చంపారు. ఈ కేసులో రాచమల్లు, ఆయన బావమరిది బంగారు రెడ్డి పేర్లులేకుండా పెద్దఎత్తున ఒత్తిళ్లు తెచ్చి ఆఖరికి తమ అనుచరులైన ఐదుగురు ఎస్సీలను నిందితులుగా చూపించారు. ఈ దారుణ హత్యతో బీసీల్లో వైసీపీ ఎమ్మెల్యే, ఆయన బావమరిది హత్యా రాజకీయాలపట్ల తీవ్ర వ్యతిరేకత గూడు కట్టుకుంది. వందల వేల కోట్ల రూపాయలు అక్రమ సంపాదన విచ్చలవిడిగా వెదజల్లి 2024 ఎన్నికల్లో గెలిచి తీరాలనే పట్టుదలతో వున్నారు. కాగా ఈదఫా తనగురువు, రాజకీయ కురువృద్ధుడైన నంద్యాల వరదరాజులరెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలో వున్నారు. ఎమ్మెల్యేపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత, సొంత పార్టీలో నేతలు క్యాడర్ అసంతృప్తితో వుండడం, ముఖ్యనేతలు (సర్పంచు కౌన్సిలర్లు) పార్టీని వీడడం రాచమల్లుకు ప్రొద్దుటూరులో ఎదురుగాలి తప్పదన్నట్లుగా వుంది. మూడో సారి హాట్రిక్ ఏమో గానీ ఓటమి ముప్పు పొంచివుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండడం, 25 ఏళ్ల వరద పరిపాలన, పదేళ్ల తీరు రాచమల్లు పరిపాలనా తీరును ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. ప్రొద్దుటూరులో రాచమల్లుకు వ్యతిరేకంగా బహిరంగంగా నోరు విప్పి మాట్లాడలేని భయానక పరిస్థితులు సృష్టించారు. స్వేచ్ఛగా వ్యాపారాలు సాగించలేని పరిస్థితులున్నాయి. దీంతో టీడీపీ టిక్కెట్టు కోసం తీవ్రమైన పోటీ వున్నా వరద నాయకత్వం కోసం ప్రజలు సర్వేల్లో స్వచ్ఛందంగా ఆయనకు మద్దతు తెలిపారు. వరదరాజులరెడ్డిది పెద్దమనిషి తరహా పాలన కావడం హింసా రాజకీయాలకు తావు లేకుండా శాంతియుత ప్రశాంత ప్రొద్దుటూరు కావాలంటే వరదరాజులరెడ్డితోనే సాధ్యమనే భావన ప్రజల్లో నెలకొంది..

ఇచ్చిన హమీలు నెరవేర్చకపోవడం

ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి 2019 ఎన్నికల ముందు ప్రొద్దుటూరు అభివృద్ధి కోసం ఏడాదికి రూ.500 కోట్ల వంతున ఐదేళ్లలో రూ.2500 కోట్ల నిధులు తెస్తానన్నాడు. రూ.513 కోట్లతో 13 పనులు మంజూరు చేయించినా ఏ ఒక్కటీ పూర్తికాలేదు. పట్టుపని పదికోట్ల బిల్లులు కూడా మంజూరు చేయించలేక పోయాడు. రెండు సెంట్లలో ఇళ్ళు కటించి లబ్ధిదారుల నుంచి ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా ఒకచేత్తోపట్టా మరోచేత్తో ఇంటిని నిర్మించి తాళం ఇస్తానని హమీ ఇచ్చారు. లేదంటే 2024లో ఈ ముఖంతో ఓట్లడగడానికి రానని, రాజీకాయాలే మానుకుంటానని హామీ ఇచ్చాడు. నేడు అదే ముఖంతో ఓట్లుడగుతున్నాడు.

బీసీలు, ఆర్యవైశ్యులు, ముస్లింలే కీలకం

నియోజకవర్గంలో సామాజిక వర్గాల లెక్కల ప్రకారం బీసీలే అధికంగా వున్నారు. వీరి తర్వాత ఆర్యవైశ్యులు, ముస్లింలు పెద్దసంఖ్యలో వున్నారు. వీరంతా ఎటువైపు నిలిస్తే వారి గెలుపు ఖాయం. ముఖ్యంగా మున్సిపల్, అర్బన్ ఓటర్లే నిర్ణాయక శక్తులు. ఈ వర్గాల జనాభా కూడా మున్సిపల్ పరిధిలోనే ఎక్కువగా వుంటున్నారు. కనుక పార్టీలన్నింటికీ మున్సిపాలిటీ ఓటర్లే కీలకం. జరిగే ఎన్నికల్లో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి డబ్బు బలంపై ఆధారపడితే వరదరాజుల రెడ్డి ప్రజాబలంతో గెలుపు ధీమాలో వున్నారు. 1952 నుంచి ప్రతి ఎన్నికల్లో బీసీ వర్గాలు టీడీపీకి ఓటు బ్యాంకుగా వుటూ వచ్చాయి. గత రెండు పర్యాయాలు వైసీపీని ఆదరించినా ఈ సారి మాత్రం టీడీపీకి పట్టం కట్టనున్నాయి.

వరదరాజులరెడ్డి బలం



- అపార రాజకీయ అనుభవం
- నిజాయితీగా వుండటం
- అవినీతికి పాల్పడకపోవడం
- ప్రజలతో సత్సంబంధాలు నెరపడం
- అన్నివర్గాలను కలిపేసుకు పోవడం
- కుటుంబం అండగా వుండటం

బలహీనతలు

- చెప్పిన మాటలు వినడం
- వ్యతిరేకులపై కేసులు పెట్టించడం
- మొండితనం ఎక్కువ

రాచమల్లు బలం



- వేల కోట్లు డబ్బు వుండటం
- పట్టుదలగా పార్టీకోసం పనిచేయడం
- కుటుంబ అండ వుండటం
- అబద్దాలు వండివార్చగల నైపుణ్యం
- సెకండరీ లీడర్ షిప్ లేకుండా చేసుకోవడం

బలహీనతలు

- విచ్చల విడిగా డబ్బు సంపాదన
- కుల పిచ్చి వుండడం
- హామీలను నెరవేర్చక పోవ డం
- ఎవరినీ నమ్మక పోవడం
- పనిచేసినందుకు కార్యకర్తల వద్ద కూడా డబ్బులు గుంజడం
- కాంట్రాక్టులన్నీ కుటుంబ సభ్యులే చేసుకోవడం

తెలుసుకోండి.....

పోలింగ్ కేంద్రాలు మూడు రకాలు

కడప (ఎర్రముక్కపల్లె), మే7: ఎన్నికల అధికారు లు పోలింగ్ కేంద్రాలను మూడు రకాలుగా విభజించారు. మొదటిది సాధారణ పోలింగ్ కేంద్రం, రెండోది సమస్యాత్మక, మూడోది అతి సున్నితమైన పోలింగ్ కేంద్రం, రాజకీ య పార్టీలు తమ అనుచరులు, కార్యకర్తలు ఒకరిపై మరొకరు దూషించుకోవడం, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, రిగ్గింగ్, గొడవలు తదితర సమస్యల ను దృష్టిలో పెట్టుకుని వీటిని విభజించారు. సాధారణ పోలింగ్ కేంద్రం కంటే అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రం వద్ద భద్రత ఎక్కువగా ఉంటుంది. పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారు. వీటి ఆధారంగా ఎన్నికలను అధికారులు పర్యవేక్షిస్తారు.

వేచిచూద్దాం.....

ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా ?



జమ్మలమడుగు, మే 7: జమ్మలమడుగులో పలు ప్రాంతాల్లో జై జగన్ జైజై జగన్, జగన్ కోసం సిద్ధం అనే స్టిక్కర్లు యదేచ్ఛగా అతికించారు. మున్సిపాలిటీ పరిధి కన్నెలూరు గ్రామం ప్రధాన రోడ్డుకు దగ్గరలో పలు చోట్ల, గ్రామంలో జగన్‌కోసం సిద్ధం అనే స్టిక్కర్లు దర్శనమిస్తున్నాయి. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాలకు సంబంధించిన చిన్న, పెద్ద ఆటోలకు వెనుకభాగాన జై జగన్, జై జై జగన్ అనే స్టిక్కర్లు దర్శనమిస్తున్నాయి. స్టిక్కర్లు దర్శనమిస్తున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని దీన్నిబట్టి చూస్తే తెలుస్తోంది. ప్రయాణికులు, బాటసారులు ఈ స్టిక్కర్లు కనిపించిన చోట జగన్‌మోహన్‌రెడ్డిపై అధికారులకు మమకారం, అభిమానం ఉండబట్టే స్టిక్కర్లపై ఎన్నికల కోడ్ వచ్చినా చర్యలు తీసుకోవడంలేదని బహిరంగంగా విమర్శిస్తున్నారు. స్థానిక గాంధీ విగ్రహం చుట్టూ ఇలాంటి స్టిక్కర్లతో ఆటోలు తిరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణం. ఇప్పటికైనా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

అధికారులకు తెలిసే.....

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘనలు

- వార్డుల్లో సిద్ధం స్టిక్కర్లు ఇంటింటికీ అతికింపు
- పర్యవేక్షించని ఫ్లయింగ్ స్క్వాడ్ టీం
- పట్టించుకోని ఎన్నికల అధికారులు



ఇంటింటి గోడలకు సిద్ధం స్టిక్కర్లు అంటిస్తున్న వలంటీర్లు వైసీపీ కార్యకర్తలు

ప్రొద్దుటూరు, మే 7: దేశమంతా ఎన్నికల కోడ్ అమలులో వుండగా ప్రొద్దుటూరులో కోడ్ ఉల్లంఘన యదేచ్ఛగా జరుగుతోంది. వైసీపీ వర్గీయులు ఇంకా తాము అధికారంలో వున్నట్లు పార్టీ పని విధానాన్ని బట్టి తేట తెల్లమౌతోంది. వలంటీర్లను రాజీనామా చేయించి వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో తిప్పుకోవడమే కాకుండా వారితో నేరుగా సిద్ధం స్టిక్కర్లు కూడా ఇంటింటికీ వెళ్లి అంటిస్తున్నారు. 30 వవార్డు నాగేంద్రనగర్ పుట్టసందులో కౌన్సిలర్ మీగడ దీప్తి భర్త మీగడ చంద్ర పర్యవేక్షణలో రాజీనామా చేసిన వలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. మరోవైపు సోముల వారిపల్లె పంచాయితీ ఈశ్వరరెడ్డినగర్, పెన్నానగర్‌లలో వలంటీర్లు సిద్ధం సిక్కర్లు ఎంపీపీ శేఖర్ యాదవ్ పర్యవేక్షణలో అతికిస్తున్నారు. వీటిపై ఇప్పటి వరకు ఎన్నికల కోడ్ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. స్టిక్కర్ల వ్యవహారంపై ఎంసీసీ నోడల్ అధికారి కమిషనర్ రఘునాధరెడ్డిని వివరణ కోరగా స్కిక్కర్లు అతికిస్తే కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే వైసీపీ అధినేతల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

గోడ రాతలు మాయం

మైదుకూరు, మే 7: సార్వత్రిక ఎన్నికలు వచ్చాయంటే గోడ కనబడితే చాలు తమ ప్రచారానికి వాడేసేవారు. గోడలపై అభ్యర్థుల పేరు, పార్టీ, గుర్తు తదితర వివరాలు బొమ్మలుగా వేసేవారు. పదేళ్ల కిందటి వరకు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఆయా పార్టీ నేతలు ఖాళీ గోడలను రిజర్వు చేసుకునేవారు. పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడమే ఆలస్యం, వెంటనే ప్రచార రాతలతో గోడలు నింపేవారు. ఎన్నికల సమయంలో శుభకార్యాలున్నా సరే ఇంటింటికీ రంగులు వేయించుకునేందుకు యజమానులు వెనుకాడేవారు. కాలక్రమేణా గోడమీద రాతలు మాయమయ్యాయి. సోషల్ మీడియా టెక్నాలజీ విపరీతంగా వినియోగంలోకి రావడంతో మునుపటి ప్రచారం రాతలు కనుమరుగయ్యాయి. దీంతో అప్పటి దాకా గోడమీది రాతలతో ఉపాధి పొందుతున్న కార్మికులు కూడా పని లేకుండా పోయింది.

వైసీపీ ప్రభుత్వానికి మైలవరంపై అవగాహనలేదా ?

గేట్ల పక్కన దెబ్బతిన్న ప్రహరీ ● కొన్ని చోట్ల పడిపోయిన గోడలు

● రోడ్డు దారుణం... దెబ్బతిన్న కాల్వలు

పడిపోయిన జలాశయం ప్రహరీ



జమ్మలమడుగు, మే 7: వైసీపీ ప్రభుత్వానికి మైలవ రం జలాశయంపై అవగాహన లేనట్లుంది. అంతేకాకుండా రైతుల పట్ల చిత్తశుద్ధిలేదని తేటతెల్లమైంది. నియోజకవర్గంలోని జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం తదితర సమీప ప్రాంతాల ఆయకట్టు రైతులను ఆదుకునే దిశగా మైలవరం జలాశయం నిర్మించారు. అప్పటి నుంచి టీడీపీ హయాంలో కొన్ని మరమ్మతులు చేపట్టారు. 2019 నుంచి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి, మైలవరం జలాశయం సమస్యలపై ఏరోజు దృష్టి సారించలేదని తెలుస్తోంది. అందులో భాగంగా మైలవరంలోని జలాశయం పక్కన గేట్ల వద్ద ప్రహరీ, సిమెంటు దిమ్మెలు కొన్ని పగిలిపోయి పూర్తిగా దెబ్బతిన్నాయి. గేట్ల వద్ద నుంచి గండికోటకు వెళ్లే దారి దారుణంగా మారింది. రోడ్లు గుంతలు దర్శనమిస్తున్నాయి. మైలవరం జలాశయం చూసేందుకు వచ్చిన ప్రజలు ఆదారి గుండా నేరుగా గండికోటకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్డు ఉంది. ఆ రోడ్డులో గుంతలు దర్శనమిస్తున్నాయి. జలాశయంలో బోటు షికారు ఏర్పాటు చేసినా రోడ్డు సక్రమంగా లేక పర్యాటకులు రావడంలేదని తెలుస్తోంది. మైలవరం జలాశయం కట్టపై రోడ్డుకు ఇరువైపులా గోడలు కొన్ని చోట్ల పడిపోయాయి. రోడ్డు దారుణంగా ఉంది. అక్కడి నుంచి గెస్ట్‌హౌస్ వద్ద అధికారుల నిర్లక్ష్యం కారణంగా కంపచెట్లు మొలచి కొన్ని చెట్లు ఎండిపోయే దిశకు చేరుకున్నాయి. గెస్ట్‌హౌస్ పక్కన బోరున్నా మరమ్మతులకు నోచుకోలేదని స్థానికుల ద్వారా తెలుస్తోంది. అయితే జలాశయం వద్ద నుంచి పోలీసు స్టేషన్ ఎదురుగా రోడ్డు పూర్తిగా దెబ్బతిని దైదేళ్లవుతున్నా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతం వెళ్లి అవే గుంతల్లో తిరిగి వెళుతున్నారు. మరికొందరు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ నుంచి తహసీల్దారు కార్యాలయం మీదుగా మైలవరం గ్రామం వెళుతున్నారు. ఉత్తర కాల్వకు ఇరువైపులా గోడలు పడిపోయాయి. ప్రస్తుతం జంబు పేరుకుని రైతులకు సమస్యగా మారింది. ఇన్ని సమస్యలున్నా అయిదు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జమ్మలమడుగు క్యాంబెల్ వైద్యశాలలో జన్మించినప్పటికి ఈ ప్రాంత అభివృద్ధిపై పట్టనట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



జలాశయం గేట్ల వద్ద దెబ్బతిన్న ప్రహరీ



జలాశయం గోడ పడిపోయిన దృశ్యం

టీడీపీ మేనిఫెస్టోతో సమగ్రాభివృద్ధి, సంక్షేమం

- నియోజకవర్గంలో భారీ చేరికలు
- 200 కుటుంబాలు పుత్తా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక





కమలాపురంలో పుత్తా నరసింహారెడ్డి, చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న సర్పంచ్ నాగేంద్రరెడ్డి అనుచరులు, పెండ్లిమర్రి బహిరంగ సభలో మాట్లాడుతున్న పుత్తా, పార్టీలో చేరిన వారితో కూటమి అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

కమలాపురం రూరల్, మే 7: మండల పరిధిలోని గంగవరం, విభరాపురం గ్రామాల్లో వైసీపీ సర్పంచ్ నాగేంద్రరెడ్డితోపాటు డీసీ నాయకుడు గోపాల్‌యాదవ్ ఏడు మంది వార్డుమెంబర్లు కలిపి 150 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణచైతనయరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ టీడీపీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. దీంతో గంగవరం, విభరాపురం గ్రామం మొత్తం టీడీపీ వశమైనట్లే. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రజలపక్షాన నిలబడి ప్రజా సేవ చేసేందుకు వస్తున్నారని, ఆయన సేవలు ఉపయోగించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.

ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటలింగ్ యాక్టు

ప్రజల భూములను కాజేసేందుకు ల్యాండ్ టైటలింగ్ యాక్టును వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తోందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు. మంగళవారం ల్యాండ్ టైటలింగ్ యాక్టుకు నిరసనగా తహసీల్దారు సుబ్రమణ్యంకు వినతిపత్రం అందించారు.

కోగటంలో పుత్తా కుటుంబం ప్రచారం

మండల పరిధలోని కోగటం గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణచైతన్యరెడ్డి తల్లి పుత్తా సరళమ్మ, ఆయన సతీమణి శ్రీచైతన్య మంగళవారం కోగటం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.

పెండ్లిమర్రి: మండలంలోని నందిమండలం గ్రామంలో మంగళవారం పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి నిర్వహించిన రోడ్‌షోకు అపూర్వస్వాగతం లభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ శ్రేణులు జనం వచ్చి కదం తొక్కారు. కడప - పులివెందుల ప్రధాన రహదారిపై సబ్‌స్టేషన్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు అంతా పసుపుమయంగా మారింది. ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజలు విసిగివేసారి పోయారని, రాష్ట్రం అంధకారంగా మారిందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ నేతలు గంగిరెడ్డి, యువనేత పుత్తా లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్ మయూర్, రామాంజనేయు లు, ఆంజనేయులు, బయన్న, సుబ్బారెడ్డి, పవన్, రామ్మూర్తి, నాగమల్లారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో 50 కుటుంబాలు చేరిక

మండలంలోని మొయిళ్లకాల్వ పంచాయతీలో మంగళవారం కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో 50 కుటుంబాలు సింగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు పుత్తా సాయినరసింహారెడ్డి, సారథిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాళ్లపల్లె శ్రీనివాసులరెడ్డి, నాగమల్లారెడ్డి, విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటసుబ్బయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూరు: రాష్ట్రాభివృద్ధి కోసం టీడీని గెలిపించాలని కమలాపురం టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. మండలంలోని దౌలతాపురం గ్రామంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దౌలతాపురంలో గతంలో టీడీపీ పాలనలోనే మంచి అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు పూర్తిగా విస్మరించి అభివృద్ధి మరిచారన్నారు. అందుకే ఎమ్మెల్యేగా పోటీ చేసే తనను ఆశీర్వదించి అవకాశం కల్పించాలన్నారు.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక

దౌలతాపురంలో పుత్తా చైతన్యరెడ్డి సమక్షంలో 40 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమాల్లో తిరుపతిరెడ్డి, కె.పుల్లారెడ్డి, లేవాకు శివారెడ్డి, లేవాకు ప్రతాప్‌రెడ్డి, ఓ.విజయభాస్కర్‌రెడ్డి, ఖాసింవలి, కొండారెడ్డి, వలి, మండల కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చలపతి, పవన్‌కుమార్‌రెడ్డి, గురుమహేశ్వర్‌రెడ్డితో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల చొప్పున రైతుల ఖాతాలలో జమచేస్తామని కమలలాపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల టీడీపీ కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వీరయ్య అధ్యక్షతన ఇంటింట ప్రచారం చేపట్టారు.

సీకేదిన్నె: మండలంలోని కొలుములపల్లె పంచాయతీ లక్కిరెడ్డిపల్లెలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు జరిగాయి. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, మహేంద్రారెడ్డి, డీవీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సూపర్-6 పథకాల గురించి వివరించారు.

ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి యువకుడు మృతి



మృతి చెందిన సూరజ్‌కుమార్

కమలాపురం రూరల్, మే 7: నగర పంచాయతీ పరిధిలోని స్టేట్‌బ్యాంకు వద్ద పనిచేస్తున్న సూరజ్‌కుమార్ (19) ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి మృతి చెందాడని ఎస్‌ఐ హృషికేశవరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సూరజ్‌కుమార్ అనే యువకుడు మరికొంత మందితో కలిసి కార్పెంటర్ పనుల నిమిత్తం కమలాపురం వచ్చి స్టేట్‌బ్యాంకు వద్ద కార్పెంటరు పనులు చేస్తూ ఉండేవాడు. యువకుడు రాత్రి వేళల్లో తన సహచరులతోకలిసి బ్యాంకుపైన నిద్రించేవాడు. అయితే 6న రాత్రి పై తెలిపిన వ్యక్తి మిగలిన వారితో కలిసి పైన నిద్రించేందుకు వెళ్లారు. ఆ సమయంలో ఫోనులో మాట్లాడుతూ వాకింగ్ చేస్తూ ఉండేవాడని ఆ తరువాత అతడు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి ఉండవచ్చని తెలిపారు. అయితే యువకుడికి అక్కడక్కడా బలమైన గాయాలవడంతో మృతి చెంది ఉంటాడని ఆయన తెలిపారు.

వడదెబ్బకు వృద్ధురాలు మృతి



గోపవరం, మే 7: గోపవరం మండలం మడకలవారిపల్లె గ్రామ నివాసి అయిన మంచా లక్ష్మమ్మ (73) అనే వృద్ధురాలు వడదెబ్బ బారిన పడి మంగళవారం మృతి చెందింది. వడదెబ్బకు గురైన లక్ష్మమ్మ ఒక్కసారిగా అస్వస్థతకు లోనై ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. అయినా ప్రయోజనం లేదు. మృతురాలి కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు

మృతి చెందిన వృద్ధురాలు మంచా లక్ష్మమ్మ

అదృశ్యం కేసు నమోదు



ముద్దనూరు, మే 7: మండల పరిధి ఉప్పలూరు గ్రామానికి చెందిన గౌకనపల్లె ఉమాపతిరెడ్డి (26)కనబడుట లేదని మంగళవారం కేసు నమోదు చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ఈ నెల 5న ఇంటి వద్ద నుంచి మోటర్ బైకులో వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారిని విచారించారు. ఆచూకీ తెలియకపోవడంతో అతని తండ్రి వెంకటసుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఉమాపతిరెడ్డి (ఫైల్ పోటో)

పెన్నానదిలో ఇసుక ఖాళీ



జమ్మలమడుగు తాడిపత్రి రోడ్డులో రాత్రి ఇసుక ట్రాక్టర్ తరలిపోతున్న దృశ్యం

- అక్రమ రవాణాదారులకు అడ్డూ అదుపు లేదు

జమ్మలమడుగు, మే 7: జమ్మలమడుగులో ఎన్నికల కోడ్ వచ్చినా సార్వత్రిక ఎన్నికలకు ప్రత్యేక బలగాలు, తనిఖీలు ఉన్నప్పటికీ ఇసుక అక్రమ రవాణాదారులపై కన్నెత్తి చూడని అధికారులు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయిదు సంవత్సరాల నుంచి అధికార పార్టీ నేతలకు, కార్యకర్తలు పెన్నానదిలో ఇసుక ఖాళీ అవుతున్నా ఆశ తీరడంలేదని పలువురు వాపోతున్నారు. ఎన్నికల వేళ ఇష్టారాజ్యంగా పెన్నానదిలో రాత్రి సమయంలో ఇసుక తరలిపోతోంది. సంబంధిత అధికారులకు తెలిసినా స్పందించకపోవడంపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇక రాత్రి సమయంలో తొమ్మిది గంటల నుంచి తెల్లవారుజాము వరకు పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు చేస్తున్నారా సంబంధిత సిబ్బంది ఉన్నట్లా లేనట్లా అనే సందేహం కలుగుతోంది. ఎన్ని చర్యలు తీసుకున్నా ఇసుక అక్రమ రవాణాదారులకు మాత్రం చట్టం చుట్టంగా మారినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.

కడపలో కబ్జాలు లేకుండా చేస్తా

- గంజాయి బ్యాచ్‌ల ఆటకట్టిస్తా
- రౌడీలను తరిమివేస్తాం
- మహిళల సమస్యల కోసం మహిళా దర్బార్
- భూగర్భ డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు అందిస్తాం
- కడప అభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రణాళిక రూపకల్పన
- కడప టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



టీడీపీ అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మే 7: "మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న కడప నగరాన్ని భూకబ్జాలకు, గంజాయికి, రౌడీయిజానికి, అరాచకాలు, అక్రమాలకు అడ్డాగా మార్చారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే భూకబ్జాలు లేని సిటీగా మారుస్తా. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలు, రౌడీల భరతం పడతా. ఆకు కూరల్లా దొరుకుతున్న గంజాయిని నిర్మూలించి మహిళలకు భద్రత కల్పిస్తా" అని కడప అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఆర్. మాధవీరెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యేగా గెలవగానే కడప నగర అభివృద్ధికి, ప్రజలకు తాను ఏం చేయబోతున్నాననే దాని గురించి ఆమె ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న: కడప అభ్యర్థిగా ప్రకటించాక చాలా త్వరగా జనాల్లోకి వెళ్లిపోయారు. జన స్పందన ఎలాఉంది?

జవాబు: నేను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కడపను మహిళకు కేటాయిస్తారని తెలిసినప్పుడు నా భర్త శ్రీనివాసరెడ్డి పోటీ చేయమని వత్తిడి తెచ్చారు. పిల్లలతో చర్చించిన తరువాత చివరికి పోటీకి ఒప్పుకున్నాను. నా భర్తపై అక్రమ కేసు పెట్టిన తరువాత తొలిసారి కడపకు వచ్చి ప్రెస్‌మీట్ పెట్టాను. ఇంటింటికీ ప్రచారానికి వెళ్లినప్పుడు మహిళా సమస్యలు ఇతరత్రా వాటిని చెప్పేవారు. నేను మహిళను కావడంతో త్వరగానే దగ్గరయ్యాను. సుమారు కడప సిటీలో 70 నుంచి 80వేల ఇళ్లకు వెళ్లాను. ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయి. పేరుకే కార్పొరేషన్.. కనీస వసతులైన రోడ్లు, తాగునీరు లేవు. బహుజన నగర్ కాలనీలో అసలు నడిచేందుకు రోడ్లు లేవు. అక్కడ చూసి ఏజెన్సీలో ఉన్నామా అనిపించింది. అక్కడ కాల్వలు, వంకల్లో నడవాల్సి వచ్చింది. నేను తొలిసారి ఇంత కష్టపడుతుంటే.. అక్కడ జనం ఎలా ఇబ్బంది పడ్డారో అనిపించింది.

ప్రశ్న: కడప నగరం కబ్జాలు, గ్యాంగ్‌లకు అడ్డాగా మారింది. దీనిపైన మీ వైఖరి..

జవాబు: కడప ఎంపీ అవినాశ్ రెడ్డి అలంఖాన్ పల్లెలో శ్మశానాన్ని ఆక్రమించి ఇల్లు కట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బ్లూప్రింట్ చేసి శ్మశానాలు ఆక్రమించి ఉంటే పడగొట్టి అప్పగిస్తాం. ప్రభుత్వ భూములు ఆక్రమించి మినిస్టరుకాలనీ నిర్మించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత మినిస్టరు కాలనీ విజిట్ చేస్తా. అక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించి లే అవుట్ వేసి ఉంటే స్వాధీనం చేసుకుంటాం. కడప చుట్టూ భూములన్నీ ఆక్రమించేశారు. సిట్ ఏర్పాటు చేసి ఆక్రమణకు గురైన భూమలు స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను కబ్జా చేయాలనే ఆలోచన తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పుడు కడపలో ఖాళీ స్థలం ఉంటే ఎవరు ఆక్రమిస్తారోనన్న భయంతో జనం బతుకుతున్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుని కబ్జాలు లేని కడపగా మారుస్తా.

ప్రశ్న: కడపలో గంజాయి విక్రయాలు ఎక్కువగా ఉన్నాయి. దీని వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.

జవాబు: నేను డివిజన్లలో తిరిగేటప్పుడు మహిళలు గొంతెమ్మ కోరికలు ఏమీ కోరడంలేదు.. గంజాయిని నిర్మూలించాలని కోరుతున్నారు. గుర్రాలగడ్డలో ఓ మహిళ భర్త కువైట్‌లో ఉంటున్నాడు. ఒంటరిగా ఉన్న తాను గంజాయి మూకలతో ఇబ్బంది పడుతున్నా అని, భయంభయంతో బతుకుతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికీ ప్రచారంలో వెళుతుంటే కొన్నిచోట్ల ప్రతి ఇంట్లో మూడు, నాలుగు సీసీ కెమెరాలు ఉన్నాయి. ఏంటి ఇన్ని సీసీ కెమెరాలు ఉన్నాయని వారిని అడిగాను. అప్పుడు చూపించారు. ఇంటి బయట పార్కు చేసిన టూవీలర్ పెట్రోలుట్యాంకు పైపు కట్ చేసి పెట్రోలు పట్టుకుంటున్నారు. కేసు పెట్టవచ్చు కదా అంటే కేసు పెడితే రేపు బండి ధ్వంసం చేస్తారు. మాపై దాడులు చేస్తారు అన్నారు. గంజాయి బ్యాచ్ వల్ల మహిళలకు చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. గంజాయి బ్యాచ్‌ను వైసీపీ నేతలు పోషిస్తున్నారు. వారి కబ్జాలు, దౌర్జన్యాలకు ఉపయోగించుకుంటున్నారు. అందుకే గంజాయి అమ్మకందారులు, కొనుగోలుదారులు, సరఫరాదారుల ఆటకట్టించి గంజాయి లేని కడపను చేస్తా.

ప్రశ్న: కడపలో గ్యాంగ్ సంస్కృతి ఎక్కువగా ఉంది. ఏం చేస్తారు?

జవాబు: ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో కొందరు యువత చెడు మార్గం పట్టారు. సుమారు 150 గ్యాంగ్‌లు ఉన్నాయి. భూకబ్జాలు, సెటిల్‌మెంట్లకు వైసీపీ నేతలు వీరిని ఉపయోగించుకుంటున్నారు. చిన్న గొడవ జరిగితే కత్తులు తీసుకుని గొడవకు వస్తున్నారు. అందుకే శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తా. గ్యాంగ్‌ల సంస్కృతిని నిర్మూలించి ప్రశాంతమైన కడపగా మారుస్తా.

ప్రశ్న: మహిళల కోసం ఏం చేయబోతున్నారు?

జవాబు: ఒక మహిళగా నేను మహిళా సంక్షేమం కోసం పాటుపడతా. ప్రతి వారం డివిజన్‌లో మహిళా దర్బార్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తా.

ప్రశ్న: ఐదేళ్ల డిప్యూటీ సీఎం పాలనపై మీ అభిప్రాయం

జవాబు: ఐదేళ్ల డిప్యూటీ సీఎం అంజద్‌బాషా పాలనలో కడపకు ఒరిగిందేమీ లేదు, కేవలం ఆయన ఆయన కుటుంబ ఆస్తులు మాత్రమే పెంచుకున్నారు. కడప జనం సమస్యలను పట్టించుకోలేదు. అందుకే ఇప్పుడు జనం అవస్థలు పడుతున్నారు.

ప్రశ్న: కడప అభివృద్ధిపై మీ ప్రణాళిక ఏంటి ?

జవాబు: ఎనిమిది నెలలుగా కడప నగరంలో పర్యటిస్తున్నా. ప్రధాన సమస్యలు గుర్తించాను. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పక్కనే పెన్నా ఉంది. ఏడాదిలో 8 నెలలు నీరు పారుతుంది. తాగునీటిసమస్య పరిష్కారం కోసం టీడీపీ హయాంలో రూ.75 కోట్లతో చెక్‌డ్యాంకు శ్రీకారం చుడితే వైసీపీ దాన్ని రద్దు చేసింది. ఇప్పుడేదో తెలుగుగంగ నీరంటూ కాలయాపన చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే నీటి సమస్య పరిష్కరిస్తాం. భూగర్భడ్రైనేజీ పూర్తి చేస్తా. శివారు ప్రాంతాలతో పాటు నగరంలో చాలా చోట్ల రోడ్లు, డ్రైన్స్‌లేవు. వాటన్నింటినీ పూర్తి చేస్తా. ఈ మేరకు ప్రణాళిక రూపొందిచుకున్నాను.

ప్రశ్న: కడప కోసం మీ ప్రత్యేక హామీ ఏమిటి ?

జవాబు: చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలతో పాటు మరికొన్నింటిని మేనిఫెస్టోలో చేర్చారు. అవి కాకుండా కడప నియోజకవర్గానికి నేను ఒక ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించాను. ప్రతిచోట రోడ్డు సౌకర్యం కల్పిస్తాం. అసౌకర్యంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయిస్తాం. ఎలాంటి పదవి లేని సమయంలో రవీంద్రనగర్‌లో మేము కొత్త బ్రిడ్జి నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాం. రేపు అధికారంలోకి వస్తే ఖర్చులకు వెనకాడకుండా రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. అలాగే కడప నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సరిచేస్తాం. కొత్త కాల్వలు నిర్మించడంతో పాటు చెత్త, వ్యర్థ పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలు ఏర్పాటు చేస్తాం. ఇంటింటికీ చెత్తవాహనాలు వచ్చేలా చేసి ఇంటి నుంచి చెత్త సేకరించేలా చర్యలు చపడతాం. సిటీ వ్యాప్తంగా మహిళలకు ప్రత్యేక టాయిలెట్స్ బాత్‌రూములు నిర్మిస్తాం. పారిశుధ్య వ్యవస్థను పటిష్టపరిచి తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురికుండా స్వచ్ఛ కడప సాధిస్తాం. అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా చర్యలు చేపడతాం. అరకొర సౌకర్యాలు, అందుబాటులో లేని డాక్టర్లతో ప్రజలకు పూర్తి సేవలు అందించలేకపోతున్న రిమ్స్ హాస్పిటల్‌ను పునరుద్ధరించి ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు దీటుగా తయారు చేస్తాం. అవసరమైన అన్ని చోట్ల ప్రాథమిక వైద్యశాలలను ఏర్పాటు చేసి కడప ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తాం..

ముస్లింలకు, క్రిస్టియన్లకు చేయూత

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని క్రిస్టియన్, ముస్లిం వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తాం. చంద్రబాబు హయాంలో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కడప నగరంలో నిర్మించిన హజ్‌హౌస్ ద్వారా మరింత సేవ చేస్తాం. ప్రభుత్వ పథకాలను ముస్లిం సోదరులందరికీ అందేలా చర్యలు తీసుకుంటాం. హజ్‌యాత్రకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ అవసరమైన వనరులు కేటాయించడంతో పాటు అన్ని వసతులు కల్పిస్తాం. మైనార్టీ బాలికలకు రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేస్తాం. నగరంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ సేవలు అందిస్తా.

పేదలకు సొంత ఖర్చులతో ప్రమాద బీమా

అనుకోకుండా జరిగే ప్రమాదాల వల్ల ఇంటి వద్ద చనిపోతే ఆ కుటుంబం రోడ్డున. పడకుండా కడప నియోజకవర్గ వ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద కుటుబాల భవిష్యత్తుకు సొంత ఖర్చులతో రక్షణ కల్పిస్తాం. అర్హులైన పేద కుటుంబాలకు ఐదు ల క్షల బీమా చేయిస్తాం. అలాగే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బుగ్గవంక వాగును పునరుద్ధరించి వరదల నుంచి ప్రజలకు రక్షణ కల్పిస్తాం. వాగు సనుందరీకరణకు శ్రీకారం చుట్టి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందిస్తాం. వాగు పరివాహక ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24గంటలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతాం. వాగు చుట్టూ వాకర్స్ ట్రాక్, సైకిల్ ట్రాక్, పార్కులు నిర్మిస్తాం. అందులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు వారు కోరుకున్న చోట స్థలాలు కేటాయిస్తాం.

యువతకు భారీ ఉద్యోగకల్పన

వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగంలో మన రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉంది. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం సాధించే వరకు నిరుద్యోగ భృతి రూ.3వేలు ప్రతి నెలా అందిస్తాం. కడప నియోజకవర్గంలోని యువతను ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తాం. సొంత డబ్బుతో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేసి ఐదేళ్లలో పదివేల మంది స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. వ్యాపారాల్లో రాణించాలనుకునే యువతకు ప్రోత్సహించి ఎంఎస్ఎంఈ మేనిఫ్యాక్చర్ యూనిట్లు ఏర్పాటు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. కార్పొరేషన్ లోన్లు ఇచ్చి యువతకు స్వయం ఉపాధి మార్గాలు అందిస్తాం.

పెద్దాయన గెలుపు అభివృద్ధికి మలుపు




6వవార్డు డ్రైవరుకొట్టాల ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి, 9 వవార్డుప్రచారంలో పాల్గొన్న వరద కుమార్తెలు అనురాధ, అరుణ కోడలుమీనా

ప్రొద్దుటూరు ,మే 7 : ప్రొద్దుటూరులో ముఖ్యంగా దళితులు వుండే వార్డులను అన్ని విధాలా అభివృద్ధిచేస్తామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 6వ వార్డు డ్రైవరు కొట్టాలలో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ సైకిల్ గుర్తుకు వేసి ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగరేలా తోడ్పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీఎస్‌ముక్తియార్, ఈవీ సుధాకర్‌రెడ్డి, చదిపిరాళ్ళ వేణుగోపాల్‌రెడ్డి ,మార్తల లక్ష్మీరెడ్డి, ఎర్రన్న, తాటి శ్రీనివాసుల యాదవ్, రవి, రమేష్, రామాంజనేయు, గోపినాథ్, సత్యారెడ్డి గురుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9వార్డులో విస్తృత ప్రచారం..: పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డిగెలుపు ప్రొద్దుటూరు అభివృద్ధికి మలుపుఅని వరద కుమార్తెలు అనురాధ, అరుణ కోడలు మీనా పిలుపునిచ్చారు. మంగళవారం 9 వవార్డులో కూటమి అభ్యర్థులైన ఎంపీ భూపేశ్‌రెడ్డిని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని గెలిపించాలని వారు ఇంటింటా ప్రచారం చేశారు. కార్య క్రమంలో మనుమరాళ్ళు కోమల్ ,శిల్ప, రమణి,చమేలి, వసంత,గురులక్ష్మీ, చీమల జ్యోతి, బోగా శివకళ్యాణి బోగాల లక్ష్మీనారాయణమ్మ, రఫీక్, గఫార్, పగిడాల దస్తగిరి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి ఆగని వలసలు..: దీంతో వైసీపీ నుంచి మంగళవారం 41 వవార్డులో వికసిత ఫౌండేషన్‌కు చెందిన శూలం లక్ష్మీ దేవి, శూలం ప్రసాద్ తదితరులు వరదరాజులరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పదేళ్ళ వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు పాలనకు విసుగుచెందిన జనం వరదరాజులరెడ్డికి పట్టం కట్టబోతున్నారు.

9 వవార్డునుంచి టీడీపీలోచేరిన వైసీపీ కార్యకర్తలు..: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 9 వవార్డు నుంచి గాలిపోతుల సుదర్శన నాయకత్వంలో వందమంది టీడీపీలో చేరారు.వీరందరికీ వరదరాజులరెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో బచ్చల పుల్లయ్య, ఆసం రఘురామిరెడ్డి,సర్పంచ్ శివచంద్రారెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. చేరినవారిలో దప్పెళ్ళ యేసోబు, రామిరెడ్డి పల్లె సునీల్.షేక్ ఇమామ్, చింటూ, ప్రేమ్, ముత్యాల శ్రీనివాసులు మునిస్వామి వారు నాయకులు పగిడాల దస్తగిరి పగిడాల మౌలాలి, గుడిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



9 వవార్డు నుంచి టీడీపీలో చేరిన 100 మంది వైసీపీ కార్యకర్తలు

ప్రొద్దుటూరు టీడీపీ ప్రజామేనిఫెస్టో విడుదల

ప్రొద్దుటూరు, మే 7 : పదేళ్ళ వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు అరాచక పాలన చూసిన ప్రజలు టీడీపీకి ఈ సారి అవకాశం ఇవ్వాలని టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ప్రజా మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. వినాయకనగర్ నుంచి రైల్వే స్టేషను వరకు లింకు రోడ్డు విస్తరణ చేపడతామన్నారు. కులాల వారీగా కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామన్నారు. జిన్నారోడ్డునుంచి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డుకు లింకు రోడ్డు విస్తరణ చేపడతామన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరిస్తామన్నారు. కాలువ నిర్మాణాలు పూర్తిచేస్తామన్నారు. వ్యాపారస్థులకు స్వేచ్ఛాయుత వాతా వరణం కల్పిస్తామన్నారు. జగనన్న కాలనీలో జరిగిన అవినీతిని బయటికి తీసి వాటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. డ్వాక్రా సంఘా లను బలోపేతం చేసి స్వయం ఉపాధి కల్పనలుపెంచుతామన్నారు. రాజోలి నిర్మాణం పూర్తి చేసి ప్రొద్దుటూరు,రాజుపాలెం మండలాలకు సాగు, తాగునీరు అందిస్తామన్నారు. చేనేత కార్మికులకు అపెరల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. మైదుకూరు రోడ్డునుంచి ఎర్రగుంట్ల రోడ్డు, వాసవి సర్కిల్ మీదుగా జమ్మలమడుగు రోడ్డులోని వైఎస్ సర్కిల్ వరకు డబుల్‌లైన్ రోడ్డు అబివృద్ధిపరుస్తామన్నారు. అధికారమిస్తే ఈ హామీలన్నీ అమలు చేస్తామన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈవీ సుధాకర్‌రెడ్డి, జంబాపురం రామాంజనేయులు, మెట్టుపల్లిఅమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు ప్రజామేనిఫెస్టో విడుదల చేస్తున్న వరదరాజులరెడ్డి

పుట్టా సమక్షంలో భారీగా చేరికలు




పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న చింతకుంట వైసీపీ నాయకులు, మైదుకూరు వాసులు

మైదుకూరు రూరల్ మే 7 : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి విజయం రాష్ట్ర ప్రజలకు చాలా అవసరమని మైదుకూరు కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. ప్రొద్దుటూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం తిప్పిరెడ్డిపల్లెకు చెందిన కోటయ్యగారి గురప్ప,గురుచంద్ర మోహన్, గురుశంకర్,అక్కిదాసరి పుల్లయ్య,రఘునాద్ తదితరులు పుట్టా సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మెన్ సి వెంకటసుబ్బయ్య,భీమయ్య తదితరుల పాల్గొన్నారు.

వనిపెంట ఎస్సీ కాలనీ వాసులు టీడీపీలో చేరిక..: మండలంలోని వనిపెంట ఎస్సీ కాలనీకి చెందిన పది కుటుంబాలు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఎస్సీ కాలనీ చెందిన బాబు,సతీష్ తదితరులు పార్టీలో చేరారు.

దువ్వూరు(మైదుకూరు)..: దువ్వూరు మండలంలోని పలు గ్రామా ల్లో ఉన్న వైసీపీ నాయకులు మంగళవారం ప్రొద్దుటూరులోని టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి చేరుకొని ఆయన సమక్షంలో టీడీపీలో చేరారు. యన్ ఎర్రబల్లెకు చెందిన గుండూరి చిన్న మహబూబ్, మూళ్ళ శిరోదాన్, గుండూరి దౌలా, ఖసీలుదే గారి జావీద్‌తో పాటు దాదాపు 20 కుటుంబాలు, చింతకుంటకు చెందిన వైసీపీ నాయ కులు ఖాదర్మోహిద్దిన్, షరీఫ్, అబ్దుల్, షామీర్, వారి అనుచరులకు చెందిన 50 కుటుంబాలు, నీలాపురం బీసీ కాలనీకి చెందిన నరసింహులు వారి అనుచరులకు చెం దిన దాదాపు 40 కుటుంబాలు టీడీపీలో చేరారు. కాగామండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రచారం నిర్వహించారు.

మైదుకూరు..: మున్సిపల్ పరిధిలోని గడ్డంవారిపల్లెకు చెందిన పలువురు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. భూమిరెడ్డి రమణ, కొత్తాకుల ప్రసాద్, సుబ్బరాయుడు, కశెట్టి ప్రసాద్, చంద్రశేఖర్‌లతో పాటు బండివారిపల్లెకు చెందిన మాదం రవి, శ్రీను, సుబ్బారెడ్డి తదితరులు చేరారు. వీరితో పాటు అక్కులాయపల్లెకు చెందిన ముని,శివ, రుద్ర, సాయి తదితరులకు చెందిన దాదాపు 70 కుటుంబాలు టీడీపీ చేరారు.

ఖాజీపేట..: మండల పరిధిలోని తవ్వారు పల్లెలో మంగళవారం మండలా ధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ఇన్‌చార్జి పుట్టా వెంకటస్వామి ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకా లు గ్రామాల్లోని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దుగ్గిరెడ్డి సరళ, నాగశివారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి వీరయ్య, చంద్ర ఓబుళరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, నాగశివారెడ్డి, సిద్దారం కదిరుల్లా, జలీల్, హర్షద్, రామానాయుడు, రమణ, సుబ్బయ్య, శ్రీ నివాసులు, క్రిష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్కు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో 50 కుటుంబాలు చేరిక..: మండల పరిధిలోని నాగసానిపల్లెకు చెందిన వైసీపీ నాయకులు సిద్ధం నూరయ్య, సుబ్బరాయుడు అనుచర వ ర్గం 30 కుటుంబాలు అలాగే పత్తూరు పంచాయతీలోని నాగపట్నానికి చెందిన వైసీపీ నాయకుడు బాలినేని పెద్దహస్సేన్, దాసరి వెంకటేష్, నిగి నేని చంద్రబోస్, నల్లగొండు చంద్రశేఖర్, వారి అనుచర వర్గం 20 కుటుం బాలు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ స్వగృహంలో చేరారు. ఈ కా ర్యక్రమంలో నంద్యాల సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: మండలంలోని దిగువనేలటూరు, మలుగుడుపాడు, బోదవాడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టాసుధాకర్‌యాదవ్ సోదరుడు పుట్టా ఆనంద్‌యాదవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మణ్యం నాగేశ్వర్‌రెడ్డి, మణ్యం రవిశంకర్‌రెడ్డి, మణ్యం రవీంద్రరెడ్డి, ముద్దుక్రిష్ణమనాయుడు, చిలమల నాగయ్య, మేకల సుధాకర్, ఎల్.రమణారెడ్డి పాల్గొన్నారు.



ఖాజీపేట... ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు



పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న నాగసానిపల్లె గ్రామస్థులు



దువ్వూరు మండలం బోయినపల్లెలో ప్రచారం చేస్తున్న పుట్టా ప్రభాకర్‌యాదవ్, టీడీపీ మండలాధ్యక్షుడు రమణారెడ్డి

ఓటర్లకు స్లిప్పుల పంపిణీలో నిర్లక్ష్యం

జమ్మలమడుగు, మే 7: జమ్మలమడుగు మండలంలోని పలు గ్రామాలతోపాటు పట్టణంలో ఓటర్లకు సంబం దించిన స్లిప్పులను పంపిణీ చేయలేదని పలువురు ఓ టర్లు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా జమ్మల మడుగు మున్సిపాలిటీ పరిధిలో బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సంబంధిత సిబ్బంది ఓటర్ స్లిప్పు లు ఇవ్వడంలేదని వాపోతున్నారు. అలాగే కొందరు ఓ టరు స్లిప్పులను పెట్టుకుని పలానా చోటికి రావాలని చెబుతున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు వెంటనే అన్ని ప్రాంతాల్లో ఓటర్లకు స్లిప్పులు అందజేయాలని ఓటర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

బద్వేలులో భూపేశ్‌రెడ్డికి ఘన స్వాగతం

● అడుగడుగునా నీరాజనాలు

(కడప - ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ కూటమి కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి బద్వేలులో కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బద్వేలు బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న మంగళవారం సాయంత్రం కూటమి ఆధ్వర్యంలో బహిరంగసభ నిర్వహిచారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె తనయుడు, యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి బహిరంగసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూపేష్‌ను కూటమి శ్రేణులు ప్రేమతో ఆహ్వానిం చారు. భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ఒప్పుకోకపోయినా సరే 2018లో చంద్రబాబే స్టీలు ప్లాంటుకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే జగన్ సీఎం అయిన ఈ ఐదేళ్లలో రెండుసార్లు టెంకాయ కొట్టి వదిలేశారన్నారు. కేవలం ఢిల్లీ టూరు అంతా ఆయన కేసుల మాఫీ కోసమే ఉపయోగించినట్లు తెలుస్తోందన్నారు.

టీడీపీలోకి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేనమామ

ముద్దనూరు మే7:ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేనమామ కుడుముల శశిధర్‌రెడ్డి సోమవారం టీడీపీ కండువా కప్పుకున్నారు. టీడీ పీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు రాజేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.



బద్వేలులో మాట్లాడుతున్న కడప ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి భూపేశ్‌రెడ్డి. చిత్రంలో అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీశ్‌రెడ్డి



బద్వేలులో భూపేశ్‌రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న టీడీపీ శ్రేణులు చిత్రంలో అభ్యర్థి బొజ్జ రోశన్న, రితీష్‌కుమార్‌రెడ్డి

మద్యం పట్టివేత

మైదుకూరు, మే 7 : అందించిన సమాచారం మేరకు వ్యవసాయ పొలంలో దాచి ఉంచిన 42 తెలంగాణ మద్యం కేసులను ఎస్‌ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్న ఘటన మంగళవారం బి మఠం లో జరిగింది. ఈ మేరకు మైదుకూరులోని ఎక్సైజ్ కార్యాలయం అధికారులు మీడియాకు తెలిపారు. అందిన సమాచారం మేరకు బీ మఠం లోని యాదవకాలనీ సమీపంలో పంట పొలంలోని గడ్డి కుప్పల వద్ద తనిఖీలు నిర్వహించగా 42 కేసులు తెలంగాణ మద్యం కేసులను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. మద్యం బాటిళ్ళపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

91 మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగం

మైదుకూరు, మే 7 : మూడో రోజు మంగళవారం నిర్వహిం చిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో 91 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 5,6 తేదీలలో నిర్వహించిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోని వారి కోసం ప్రత్యేకంగా మంగళ, బుధవారం వేసుకోవచ్చని ఎన్నికల సంఘం ప్రకటించింది. కాగా మంగళవారం 91 మంది ఓట్లు వేశారని, బుధవారం కూడా ఓటు వేయవచ్చని ఆర్వో చంద్రమోహన్ తెలిపారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం




బద్వేలు 21వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మాచుపల్లె లక్ష్మీదేవి తదితరులు, పోరుమామిళ్ల దమ్మనపల్లె పంచాయతీలోని ఈదుళ్లపల్లెలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారు

బద్వేలు రూరల్, మే 7 : ఎన్‌డీఏ కూటమిలో భాగంగా బ ద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జ రోశన్నను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటునందించాలని తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మీదేవి, 21వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మాచుపల్లె వెంకటక్రిష్ణారెడ్డి కోరారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు తెలుగుగంగ కాలనీలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, కొరపాటి సురేంద్ర, యల్లు సుబ్బారెడ్డి, రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అట్లూరు..: మండలంలోని కొండూరు, గోపీనాధపురం, మహ్మదాయపల్లె గ్రామాల్లో టీడీపీ నేతలు సుధారాణి, మల్లికార్జునరెడ్డి, రామచంద్రారెడ్డి, అమర్‌నాధరెడ్డి ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నకు కమలం గుర్తుకు, కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్ రెడ్డికి సైకిలు గుర్తుకు ఓటేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కె.చిన్నపరెడ్డి, నాగిరెడ్డి, బుర్రిరాజా, బత్తల వెంకటసుబ్బయ్య, మద్దూరు సుబ్బారెడ్డి,వెంకటక్రిష్ణ, నరసింహ, టీడీపీ కార్యకర్తలుపాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో 20 కుటుంబాలు చేరిక

పోరుమామిళ్ల, మే 7 :మండలంలో దమ్మనపల్లె పంచాయతీ పరిధిలోని ఈదుళ్లపల్లెలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, సర్పంచ్ సురేంద్ర, టీడీపీ నాయకులు సీతా వెంకటసుబ్బయ్య, తోటబ్రహ్మయ్య సమక్షంలో వైసీపీకి చెందిన వార్డుమెంబరు పుల్లయ్యతో పాటు 20 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికే పెద్దపీట వేస్తాం

గోపవరం..: గోపవరంమండలం పరిధిలోని కొత్తరేకలకుంట్లగామంలో ప్రచారంలోభాగంగా 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి అధికారం చేపట్టిన వెంటనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఆమె అన్నారు. పార్టీలో చేరిన వారికి విజయమ్మ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో యల్లారెడ్డి, బాలచెన్నయ్య, ఎన్‌కేశయ్య, సుబ్బరాయుడు, కూటమి కార్యకర్తలుపాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారుతో సమగ్రాభివృద్ధి

బద్వేలు, మే 7: ప్రధానిగా కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో సీఎం గా చంద్ర బాబు అయితేనే రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకోవచ్చని అందుకే కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వచ్చేందుకు కూటమి అభ్యరు లైన బొజ్జా రోశన్నకు కమలం గుర్తుపై , ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు ఆర్టీసీ బస్టాండు వద్ద టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం టీడీపీ కడప పార్లమెంటు అభ్యర్థి భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకాలు, భూకబ్జాలు తప్ప అబివృద్ధి ఎక్కడ జరిగిం దని ఆయన ధ్వజమెత్తారు.బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి, కబ్జాలు తప్ప, రాష్ట్రం అబివృద్ధి జరగలేదన్నారు. అనంతం ఆర్టీసీ బస్టాండు నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, బొమ్మన సుబ్బరాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి రవికుమార్‌రెడ్డి, రాగిమాను ప్రతాప్‌కుమార్, కొంకుల రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గోపవరంలో ప్రచారం చేస్తున్న కూటమి నేతలు



అట్లూరు మండలం కొండూరులో ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు

జగన్ రాక్షసానందం



ప్రొద్దుటూరులో ఐసీఐసీఐ బ్యాంకు వద్ద నిరీక్షిస్తున్న వృద్ధులు

- పండుటాకులపై కొనసాగుతున్న పగ
- వారం రోజులు గడుస్తున్నా బ్యాంకుల వద్ద పడిగాపులు
- ఎన్నికల వరకు కొనసాగించేందుకు కుట్ర

ప్రొద్దుటూరు, మే 7: వృద్ధుల పెన్షన్ కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి... ఓ పక్క భగభగ మండే ఎండలు... ఈ ఎండలకు బతికి బట్టకడితే చాలు రా నాయనా అనుకునే సమయంలో పండుటాకులకు జగన్ నరకం చూపిస్తున్నాడు. పైగా ఈ పాపం అంతా చంద్రబాబుదే అని నెపం నెట్టి సీఎం జగన్ రాక్షసానందం పొందుతున్నాడు. కొందరు వైసీపీ నేతలు ఇదే బాటను ఎంచుకున్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఏకంగా బ్యాంకుల వద్దకు వెళ్లి వృద్ధులకు నీళ్లు, మజ్జిగ పంపిణీ చేసి ఈ కష్టాలకు చంద్రబాబునాయుడు కారణమని విష ప్రచారం చేస్తున్నాడు. వాస్తవానికి గత నెలలో పెన్షనర్లు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పెన్షన్లు ఇళ్ల వద్దే పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అయితే ఎలాగైనా చంద్రబాబును దోషిగా చూపాలనే కుట్రతో ఈనెల పెన్షన్ డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమ చేశారు. దీంతో వారం రోజులుగా వృద్ధులు, వికలాంగులు బ్యాంకులు, సచివాలయాల చుట్టూ మండుటెండల్లో తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే కొందరు వృద్ధులు వడదెబ్బకు గురై మృతి చెందారు. వారం రోజులు దాటినా ఇంకా వృద్ధుల పెన్షన్ పంపిణీ పూర్తి కాలేదు. ఇందుకు కారణం బ్యాంకుల ఖాతాలు చాలా ఏళ్లుగా రన్నింగ్‌లో లేకపోవడంతో బ్లాక్ అయ్యాయి. ఆ ఖాతాలు పునరుద్ధరణ చేసుకోవాలంటే ఆధార్‌కార్డు జిరాక్స్, వెయ్యి రూపాయల నిల్వ పెడితే తప్ప పునరుద్ధరణ కావడం లేదు. ఖాతాల పునరుద్ధరణ జరగాలంటే రెండురోజుల సమయం పడుతోంది. దీనికి తోడు ప్రభుత్వం వేసిన రూ.3వేలలో వెయ్యి రూపాయలు బ్యాంకు నిల్వ, రాను పోనూ రూ.500 ఖర్చు వస్తోంది. దీంతో రూ.1500 మాత్రమే అందుతున్నాయి. దీనికోసం వృద్ధులు పడుతున్న అగచాట్లు వర్ణనాతీతం. ఇలాగే మే 13న జరగబోయే ఎన్నికల నాటికి కూడా వీళ్లను బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేసి.. చంద్రబాబును దెబ్బతీయాలనే కుట్ర పూరితంగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని పలువురు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

అదృశ్యం కేసు నమోదు

ముద్దనూరు, మే 7: మండల పరిధి ఉప్పలూరు గ్రామానికి చెందిన గౌకనపల్లె ఉమాపతిరెడ్డి (26)కనబడుట లేదని మంగళవారం కేసు నమోదు చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ఈ నెల 5న ఇంటి వద్ద నుంచి మోటర్ బైకులో వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారిని విచారించారు. ఆచూకీ తెలియకపోవడంతో అతని తండ్రి వెంకటసుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎన్డీయే ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి





ముద్దనూరులో మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి, చిత్రంలో భూపేశ్‌రెడ్డి, వేపరాల గ్రామంలో ప్రచారం చేస్తున్న ఆది సతీమణి అరుణ

ముద్దనూరు మే 7: ఎన్డీయే ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని, శెట్టివారిపల్లె గ్రామాన్ని గండికోట బ్యాక్ వాటర్ ముంపు కింద చేర్చి రూ.10లక్షల ప్యాకేజీ వర్తించేలా చర్యలు తీసుకుంటామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు.ముద్దనూరు మండలంలో మంగళవారం ఎన్డీయే కూటమిలో ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు.బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి యామవరం గ్రామం నుంచి రోడ్‌షో ప్రారంభించారు. చింతకుంట, కమ్మవారిపల్లె, కొత్తచౌటిపల్లె, శెట్టివారిపల్లె, కొర్రపాడు, మంగపట్నం. దేనేపల్లి, ఆరవేటిపల్లె, బొందలకుంట,చిన్నదుద్యాల, నల్లబల్లె, వేల్పుచర్ల, ఉప్పలూరు, కొలవలి, కోనాపురం, ఆర్జీపల్లె, తిమ్మాపురం, మీదుగా ముద్దనూరు టౌన్‌కు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు యామవరం మురళీధర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, చింతకుంట సుదర్శన్‌రెడ్డి, రామచంద్రుడు, నాగిరెడ్డి, శేఖర్‌నాయుడు, లక్ష్మీనారాయణ, జగదీశ్వరరెడ్డి, కేశవరెడ్డి, అపర్ణ, బసయ్య, రామాంజనేయరెడ్డి, గోపాలక్రిష్ణయ్య, తులశయ్య, మాబు, శివరామిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా మండల సీనియర్ నాయకుడు అలీషేర్ మంగళవారం రాత్రి ఎన్డీయే తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కొండాపురం నుంచి 200 కుటుంబాలు

కొండాపురం టౌన్ నుంచి దాదాపు 200 కుటుంబాలు ఎన్డీయేలో చేరాయి.ముద్దనూరులో మంగళవారం రాత్రి వారికి ఆదినారాయణరెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మైలవరం: మండల పరిధిలోని వేపరాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణ, జయరామిరెడ్డి సతీమణి సీతమ్మ మంగళవారం ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులైన ఆదినారాయణరెడ్డి కమలం గుర్తుకు, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దొమ్మరనంద్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి సమక్షంలో యనయల ప్రతాప్‌రెడ్డితో పాటు 20 కుటుంబాల వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల క్రిస్టియన్‌లైన్ వైసీపీకి చెందిన వారు మంగళవారం రాత్రి బీజేపీలోకి చేరారు. నడివూరు మాజీ ఎంపీటీసీ ఎస్.సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు డాక్టర్ రాజేష్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఆళ్లగడ్డ సురేష్, తప్పెట ప్రశాంత్, ప్రవీణ్, కార్తీక్, ఎం.ప్రవీణ్, అనిల్, పెద్దరాజన్న, చిన్న రాజన్న తదితరులు సుమారు వంద కుటుంబాలు బీజేపీలోకి చేరారు. కార్యక్రమంలో మాజీ ఎస్.బాలనారాయణరెడ్డి, రఘు నాథరెడ్డి, జిల్లెల్ల ఆదినారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహి జగన్ : మాజీ ఎమ్మెల్సీ



జమ్మలమడుగులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

జమ్మలమడుగు, మే 7: రాష్ట్రంలో ముస్లింలకు ఎలాంటి అభివృద్ధి చేయకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్రోహం చేశారని మాజీ ఎమ్మెల్సీ మహ్మద్‌ఇక్బాల్ విమర్శించారు. మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బటన్ నొక్కడం పేరుతో అభివృద్ధి లేకుండా వ్యవస్థలన్నీ నాశనం చేశారన్నారు. రాష్ట్రంలోని అవ్వా తాతలకు వారి చావుకు కారణం జగనే అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ సచివాలయ ఉద్యోగులు, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ఉద్యోగులు ఉన్నా వారికి బ్యాంకుల్లో పింఛన్ డబ్బులు జమ చేయడం మోసపూరితమేనన్నారు. సొంత చెల్లెలే డ్రామాలు మానుకోవాలని, గులకరాయి డ్రామా ప్లాస్టర్ తీసివేయాలని లేదంటే సెప్టిక్ అవుతుందని చెబితే దాన్ని తొలగించి ఏ గాయం లేకున్నా ప్రజల్లో సానుభూతికోసం కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడడం సిగ్గుచేటన్నారు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెబుతున్నారని వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని అన్నారు. జమ్మలమడుగులో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి కమలం గుర్తుకు, కడప టీడీపీ పార్లమెంటు అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముస్లింలు ఎలాంటి అపోహలు పెట్టుకోరాదని, బీజేపీ ప్రభుత్వం అంటే భయపడాల్సిన పనిలేదని తప్పుడు ప్రకటనలు చేస్తున్న ఎన్‌ఆర్‌సీ, సీఏఏలు ఏమీ లేవని జగన్‌కు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

కూటమి పార్టీలన్నీ ముస్లిం రిజర్వేషన్‌కు కట్టుబడి వున్నాయి

ప్రొద్దుటూరు, మే 7: కూటమిలో పార్టీలన్నీ ముస్లిం రిజర్వేషన్లకు కట్టుబడి వున్నాయని మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళ వారం ఇస్లాంపురం వీధిలోని ముక్తియార్ స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 140 సీట్లతో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాబోతుందన్నారు. ప్రొద్దుటూరులో కూటమి అభ్యర్థులైన వరదరాజులరెడ్డిని, భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని ముస్లిం మైనార్టీలను కోరారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, వీఎస్ ముక్తియార్, మునీర్, జయలింగారెడ్డి పాల్గొన్నారు.

వడదెబ్బకు వృద్ధురాలు మృతి

గోపవరం, మే 7: గోపవరం మండలం మడకలవారిపల్లె గ్రామ నివాసి అయిన మంచా లక్ష్మమ్మ (73) అనే వృద్ధురాలు వడదెబ్బ బారిన పడి మంగళవారం మృతి చెందింది. వడదెబ్బకు గురైన లక్ష్మమ్మ ఒక్కసారిగా అస్వస్థతకు లోనై ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. అయినా ప్రయోజనం లేకపోవడంతో మృతురాలి కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యారు.

పెన్నానదిలో ఇసుక ఖాళీ



జమ్మలమడుగు తాడిపత్రి రోడ్డులో రాత్రి ఇసుక ట్రాక్టర్ తరలిపోతున్న దృశ్యం

- అక్రమ రవాణాదారులకు అడ్డూ అదుపు లేదు

జమ్మలమడుగు, మే 7: జమ్మలమడుగులో ఎన్నికల కోడ్ వచ్చినా సార్వత్రిక ఎన్నికలకు ప్రత్యేక బలగాలు, తనిఖీలు ఉన్నప్పటికీ ఇసుక అక్రమ రవాణాదారులపై కన్నెత్తి చూడని అధికారులు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయిదు సంవత్సరాల నుంచి అధికార పార్టీ నేతలకు, కార్యకర్తలు పెన్నానదిలో ఇసుక ఖాళీ అవుతున్నా ఆశ తీరడంలేదని పలువురు వాపోతున్నారు. ఎన్నికల వేళ ఇష్టారాజ్యంగా పెన్నానదిలో రాత్రి సమయంలో ఇసుక తరలిపోతోంది. సంబంధిత అధికారులకు తెలిసినా స్పందించకపోవడంపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇక రాత్రి సమయంలో తొమ్మిది గంటల నుంచి తెల్లవారుజాము వరకు పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు చేస్తున్నారా సంబంధిత సిబ్బంది ఉన్నట్లా లేనట్లా అనే సందేహం కలుగుతోంది. ఎన్ని చర్యలు తీసుకున్నా ఇసుక అక్రమ రవాణాదారులకు మాత్రం చట్టం చుట్టంగా మారినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.

ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి యువకుడు మృతి



మృతి చెందిన సూరజ్‌కుమార్

కమలాపురం రూరల్, మే 7: నగర పంచాయతీ పరిధిలోని స్టేట్‌బ్యాంకు వద్ద పనిచేస్తున్న సూరజ్‌కుమార్ (19) ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి మృతి చెందాడని ఎస్ఐ హృషికేశవరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సూరజ్‌కుమార్ అనే యువకుడు మరికొంత మందితో కలిసి కార్పెంటర్ పనుల నిమిత్తం కమలాపురం వచ్చి స్టేట్‌బ్యాంకు వద్ద కార్పెంటరు పనులు చేస్తూ ఉండేవాడు. యువకుడు రాత్రి వేళల్లో తన సహచరులతోకలిసి బ్యాంకుపైన నిద్రించేవాడు. అయితే 6న రాత్రి పై తెలిపిన వ్యక్తి మిగలిన వారితో కలిసి పైన నిద్రించేందుకు వెళ్లారు. ఆ సమయంలో ఫోనులో మాట్లాడుతూ వాకింగ్ చేస్తూ ఉండేవాడని ఆ తరువాత అతడు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి ఉండవచ్చని తెలిపారు. అయితే యువకుడికి అక్కడక్కడా బలమైన గాయాలవడంతో మృతి చెంది ఉంటాడని ఆయన తెలిపారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

- 15 గొర్రెలు మృతి.. 10 గొర్రెలకు గాయాలు



కుక్కల దాడిలో గాయపడ్డ గొర్రెలను చూపుతున్న రైతులు

సంబేపల్లె, మే 7: మండల పరిధిలోని ఎగువ సోమవరం గ్రామం సమీపంలోని పొలికొండమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసుకున్న గొర్రెల దొడ్డిపై మంగళవారం కుక్కలు దాడి చేయడంతో గుది సుధాకర్‌కు చెందిన 15 గొర్రెలు మృతి చెందగా, 10 గొర్రెలకు గాయాలయ్యాయి. ఒక జత గొర్రెలు రూ.20 వేల నుంచి 25 వేలు విలువ చేస్తాయని, ఈ దాడిలో సుమారు రూ.లక్షా 50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. ఈ విషయాన్ని పశువైద్యాధికారి రెడ్డిధ్యానకు తెలియజేసినట్లు వివరించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

నిమ్మనపల్లి, మే 7: తీసుకొన్న డబ్బు చెల్లించనందుకు ఓ వ్యక్తిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి గాయపరడంతో కేసు నమోదు చేసినట్లు మంగళవారం హెడ్ కానిస్టేబుల్ రమేష్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొండయ్యగారిపల్లి పంచాయతి వెంకోజిగారిపల్లి చెందిన బడికాయలపల్లి రవికుమార్, రెడ్డివారిపల్లి పంచాయతి చలిమామిడి దళితవాడకు చెండిన రామచంద్ర దగ్గర రూ.10లు అప్పుగా తీపుకొన్నాడు దీంతో సోమవారం మదనపల్లికి ఆటోలో వెళుతుండగా అతని ఆటోను ఆపి మొత్తం బాకీ చెల్లించాలని రామచంద్ర, అతని కుమారుడు గౌతమ్, అతని మామ చంద్ర ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపర్చారన్నారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

వ్యక్తి మృతికి కారణమైన నిందితులపై కేసు నమోదు

మదనపల్లె అర్బన్, మే 7: మదనపల్లె పట్టణం నీరు గట్టువారిపల్లె, చౌడేశ్వరినగర్‌లోని ఎరుకులరెడ్డి నివాసంలో చేనేత కార్మికుడు అశోక్‌బాబు(34) మృతికి కారకులైన నిందితులపై కేసు నమోదు చేసినట్లు మదనపల్లె వన్‌టౌన్ ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పోలీసుల కథనం మేరకు మగ్గాల ఇంటి యాజమాని ఎరుకులరెడ్డి ఇంట్లో చేనేత కార్మికుడిగా పనిచేస్తూ అశోక్‌బాబు తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని అనుమానంతో గత నెల 30న ఎరుకులరెడ్డి, చలపతి, రాజేష్, సుభద్రలు ఇంటికి పిలిచి అతన్ని కొట్టడం జరిగింది. అంతటితో ఉండకుండా మరుసటి రోజు మళ్లీ అశోక్‌బాబును ఇంటికి పిలిచి ఆ నలుగురు నీఅంతకు నీవే చనిపో, లేకపోతే మేము కలిసి నిన్ను చంపేస్తామని చెప్పడంతో మనస్తాపం చెందిన అతను అనప గుట్టలోని తన బంధువులు ఇంటికి వెళ్లి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. స్థానికులు గమనించి మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఇక్కడ డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతిలో చికిత్స పొందుతూ మంగళవారం అశోక్‌బాబు మృతి చెందినట్లు తెలిపారు. అశోక్‌బాబు నాన్న ఫిర్యాదు మేర కు నిందితులైన ఎరుకులరెడ్డి, చలపతి, రాజేష్, సుభద్ర పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కుక్క తెచ్చిన తంటా.. 11మందిపై కేసు నమోదు

నిమ్మనపల్లి, మే 7: కుక్క తెచ్చిన తంటతో 11మందిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రెడ్డివారిపల్లి పంచాయతి సోమానపల్లికు చెందిన మల్లీశ్వరి తన బంధువైన హర్షను అదే గ్రామానికి చెందిన గోపి పెంపుడు కుక్క కరవడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకొన్నారు. దీంతో మల్లీశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోపి, రమణమ్మ, వేణు, బాలు, కార్తిక్, శాంతిలపై, గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెడ్డెప్ప మల్లీశ్వరి, గంగాధర, మంగమ్మ, గౌతమిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.